నేటి దినపత్రిక
# సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
ఆదివారం | 06 ఏప్రిల్ 2025 | పేజీలు 8

## కోదండరామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఆనం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని చింతారెడ్డి పాలెంలో కోదండరామస్వామి ఆలయంలో శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలలో భాగంగా నెల్లూరు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గం సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి దంపతులు పుట్టమను సేకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఆలయంలో జరిగిన వేడుకల్లో పాల్గొని అందరితో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో చింతారెడ్డిపాలెం గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### వైసీపీ కార్యాలయంలో
## బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బాబూజగ్జీవన్ రాం జయంతి వేడుకలు నిర్వహించారు. బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి వైసీపీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మందల వెంకట శేషయ్య మాట్లాడుతూ.. సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధులు,

-మిగతా 2లో

### ప్రశాంతమ్మ చొరవతోనే షుగర్ ఫ్యాక్టరీ
## కార్మికుల సమస్యకు పరిష్కారం



- అసెంబ్లీలో ప్రస్తావించిన కారణంగానే కార్మికుల సమస్యలపై ప్రభుత్వం స్పందించింది
- రూ.28 కోట్ల బకాయిలు చెల్లించేందుకు అంగీకరించిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు

8లో

## బుచ్చి పట్టణాభివృద్ధి నా బాధ్యత

- ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి ఘన స్వాగతం పలికిన ఖాజానగర్ వాసులు
- గుడిపల్లి కాలువకు ఇరువైపులా కాంక్రీట్ రివీట్మెంట్, సేఫ్టీ వాల్స్ నిర్మాణానికి కృషి చేస్తా
- నా గెలుపులో బుచ్చిరెడ్డి పాళెం వాసులది కీలక పాత్ర
- ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలను పరిష్కరించండి.. కౌన్సిలర్లకు సూచన



**బుచ్చిరెడ్డిపాళెం, మేజర్‌న్యూస్ :**

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక గత కొన్నేళ్లుగా ఆగిపోయిన అభివృద్ధి పనులు పునః ప్రారంభమవుతున్నాయని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని ఖాజానగర్ ప్రాంతంలో పర్యటించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించి అభిమానం చాటుకున్నారు. మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచారాన్ని తలపించేలా వీధి వీధికెళ్ళి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక సమస్యలకు సంబంధించి వినతి పత్రాలు స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 5, 6, 7 వార్డుల పరిధిలో రోడ్లు, డ్రైన్లు, తాగునీటి సరఫరా తదితర సౌకర్యాలను పరిశీలించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. తాగునీటి ఎద్దడి ఉన్న 02, 10, 11, 12, 13 వార్డులలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో ఎంపీ లాడ్స్ ద్వారా రూ.12.50 లక్షలు వెచ్చించి 5 బోర్‌వెల్స్ వేసిన విషయాన్ని ప్రస్తావించారు. 5, 6వ వార్డులలో ప్రజావసరాలను దృష్టిలో ఉంచుకొని రూ.7 లక్షలు ఎంపీ లాడ్స్ ద్వారా గుడిపల్లి కాలువపై కల్వర్టుల నిర్మాణానికి నిధులు మంజూరు చేశామన్నారు. గుడిపల్లి కాలువలో సిల్ట్ క్లియరెన్స్‌తో పాటు ఇరువైపులా కాంక్రీట్ రివీట్మెంట్ సేఫ్టీ వాల్ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు.



పెరిగిన జనాభా అవసరాలను దృష్టిలో ఉంచుకొని బుచ్చిరెడ్డిపాళెం 6వ వార్డులో కొత్తగా రేషన్ షాపు మంజూరుకు కృషి చేస్తానన్నారు. 7 వార్డులో ఉర్దూ స్కూల్ వెనుక వైపు కొత్త సీసీ రోడ్డు వేసేందుకు ఎస్టిమేట్లు తయారు చేయాల్సిందిగా అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు. ఖాజానగర్ ప్రాంతంలో డ్రైనేజ్ కాలువల

### ఎమ్మెల్యే కావ్య సొంత నిధులతో..
## గ్రంధి కాంస్య విగ్రహ నిర్మాణం పరిపూర్ణం



### 8న మంత్రులచే ఆవిష్కరణకు ముమ్మర ఏర్పాట్లు

**కావలి, మేజర్‌న్యూస్ :**

నాలుగు దశాబ్దాలు కావలి పట్టణాన్ని మకుటం లేని మహారాజులా పాలించిన దివంగత నేత గ్రంధి యానాదిశెట్టి కాంస్య విగ్రహ ఆవిష్కరణకు సర్వం సిద్ధమౌతోంది. ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి తన సొంత నిధులతో విగ్రహాన్ని నెలకొల్పుతుండగా.. మాగుంట పార్వతమ్మరోడ్డు, బిజిలిబజార్ సెంటర్లో ఏర్పాటు చేస్తున్నారు. మంగళవారం 8న మంత్రులు, జిల్లా నేతల చేతుల మీదుగా విగ్రహావిష్కరణ జరగనుంది. గతంలో చెప్పిన మాట మేరకు అనతి కాలంలోనే విగ్రహాన్ని నిర్మించి

-మిగతా 2లో



# ఎస్సీ ఎస్టీల అభ్యున్నతికి నిరంతరం కృషి : కలెక్టర్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. శనివారం ఉదయం నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 118వ జయంతి వేడుకలను సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కలెక్టర్ ఆనంద్, జేసీ కార్తీక్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. తొలుత బాబు జగ్జీవన్‌రాం చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో జయంతి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. దేశంలో సామాజిక న్యాయం కోసం పోరాడి బడుగు బలహీన వర్గాల ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన గొప్ప సంఘ సంస్కర్త జగ్జీవన్ రామ్ అని అన్నారు. ఎందరో మహనీయులు ఎన్నో అవమానాలు, ఇబ్బందులను అధిగమించి ఉన్నతస్థానాల్లో అందరికి ఆదర్శంగా నిలిచారని, దేశం కోసం త్యాగాలు చేశారని, వీరిని ఆదర్శంగా తీసుకుని ఎన్ని కష్టాలెదురైనా బాగా చదువుకుని తమ హక్కులు సాధించుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. జిల్లాలో సుమారు 30శాతం ఎస్సీ, ఎస్టీల జనాభా ఉన్నారని, వీరి సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ కార్యక్రమాలు చేపడుతున్నట్లు కలెక్టర్ వివరించారు. సుమారు పదివేల మంది గిరిజనులు ఆధార్ కార్డులు లేకుండా వున్నారని, వీరందరికి ఆధార్‌కార్డులు ఇప్పించి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. మరో ఆరునెలల్లోగా ఆధార్‌కార్డులు ఇప్పించాలనే లక్ష్యం పెట్టుకున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఈ విషయమై పలు సంఘాల నాయకులు తమ వంతు సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ఎస్సీ, ఎస్టీల్లో బాల్యవివాహాలు, టీనేజ్ ప్రెగ్నన్సీల నివారణకు, అక్షరాస్యత పెంపొందించుకునేందుకు అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. బాబు జగ్జీవన్‌రాం, జ్యోతి రావుపూలే, అంబేద్కర్ వంటి మహనీయుల స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతికి జిల్లా యంత్రాగానికి సహకారం అందించాలని కోరారు.

జాయింట్ కలెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ.. మహనీయులు చరిత్ర తెలుసుకోవడంతోపాటు వారి స్ఫూర్తితో చరిత్రలో తమకు ఒక ప్రత్యేక స్థానం సాధించాలనే పట్టుదల, కార్యదక్షత విద్యార్థులు అలవరచుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కేవలం చదువు, ఉద్యోగాలు మాత్రమే కాకుండా ప్రతిఒక్కరూ సమాజ హితం కోసం పనిచేయాలన్నారు. సమాజంలో జరుగుతున్న పరిణమాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలని సూచించారు. భారత రాజ్యాంగం కల్పించిన ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను ఉపయోగిం చుకుని పది మందికి ఉపాధి అవకాశాలు కల్పిం చేలా రాణించాలన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం గురించి గ్రామస్థాయిలో అవ గాహన కల్పించాలని పలు సంఘాల నాయకు లను కోరారు. ఈ చట్టం ఎటువంటి రక్షణ కల్పిస్తుందో వివరించాలన్నారు. తొలుత పలు సంఘాల నాయకులు జగ్జీవన్‌రాం జీవిత విశేషాలు, రాజకీయంగా ఆయన ఎదిగిన తీరు, దేశానికి, బడుగు బలహీనవర్గాలకు ఆయన చేసిన సేవలను వివరించారు. కార్యక్రమంలో డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు, సోషల్‌వెల్ఫేర్ డీడీ శోభారాణి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసులు, విద్యార్థినిలు, పలు సంఘాల నేతలు పాల్గొన్నారు.

# ముస్లింలకు చంద్రబాబు వెన్నుపోటు

- వక్ఫ్ బిల్లుని ముస్లిం సమాజం ముక్త కంఠంతో వ్యతిరేకించింది
- అయినా చంద్రబాబు మద్దతు తెలిపి ముస్లింలను మోసగించారు
- డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా వైయస్సార్సీపీ మద్దతిచ్చిందంటూ తప్పుడు ప్రచారం
- వైయస్సార్సీపీ ముస్లిం మైనారిటీ విభాగం నాయకులు




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** దేశ వ్యాప్తంగా ముస్లిం సమాజం వ్యతిరేకిస్తున్న వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతు పలకడం ద్వారా చంద్రబాబు చరిత్రహీనుడిగా నిలిచిపోతున్నారని మాజీ డిప్యూటీ మేయర్ ఖలీల్ అహ్మద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం నెల్లూరు వైయస్ఆర్‌సీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ విరుద్ధమైన బిల్లు ఆమోదం పొందేందుకు పూర్తి సహకారాన్ని అందించిన చంద్రబాబు ముస్లింల పట్ల తన వ్యతిరేక వైఖరిని చాటుకున్నారని మండిపడ్డారు. వక్ఫ్ భూములను కాజేసే కుట్రలో తెలుగుదేశం పార్టీ భాగస్వామి అయ్యిందని ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వం ముస్లింలకు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు అమ్మెండ్మెంట్ బిల్లును కూటమి ప్రభుత్వం అనుకూలంగా ఓటు వేసి ముస్లింలకు తీరని ద్రోహం చేశారని భవిష్యత్తులో టీడీపీ,జనసేనలకు తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉండారని తెలియజేశారు. లోక్‌సభ, రాజ్యసభలో వక్ఫ్ సవరణ చట్టాన్ని రాజ్యాంగ విరుద్ధంగా ముస్లింల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవేశపెట్టి ఆమోదం తెలిపిన బిజెపి టిడిపి జనసేన వాటికి మద్దతుగా నిలిచిన మతతత్వ పార్టీలకు ప్రజలు కచ్చితంగా బుద్ధి చెప్తారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సయ్యద్ హంజా హుస్సేనీ అన్నారు. వక్ఫ్ భూములను అన్యాక్రాంతం చేయడం కోసం నల్ల చట్టాన్ని ప్రవేశపెట్టి ముస్లింలను దగా చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు బుద్ధి చెప్పే రోజు ఎంతో దూరంలో లేదని మండిపడ్డారు ఎవడి అబ్బ సొత్తు అని, మీరు మా భూములను పేదలకు పంచుతామని అంటుంటే హాస్యాస్పదంగా ఉందన్నారు. మీ పరిపాలనలో హిందూ సోదర సోదరీమణులకే న్యాయం జరగట్లేదని మరి ముస్లింల విద్వేషులైన మీరు ముస్లింలకు మేలు చేస్తారంటే నమ్మేస్థితిలో ఎవరు లేరన్నారు. ముస్లింలకు జరిగిన అన్యాయంపై వైసీపీ పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉందని బిల్లును వాపసు తీసుకునే వరకు మా పోరాటం ఆగదని, దేనికైనా సిద్ధం అని రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులు హంజా హుస్సేనీ తెలియజేశారు. వక్ఫ్ సవరణ బిల్లుకు ఆమోదం తెలపడం పట్ల టీడీపీపై రాష్ట్రవ్యాప్తంగా ముస్లింలలో తీవ్రమైన ఆగ్రహావేశాలు వ్యక్తం కావడంతో వైయస్సార్సీపీ మీద బురదజల్లాలని సోషల్ మీడియా ద్వారా టీడీపీ తప్పుడు ప్రచారం మొదలుపెట్టింది. లోక్‌సభలో ఈ బిల్లును వైయస్ ఆర్‌సీపీ వ్యతిరేకించిందని ఒకరోజు, రాజ్యసభలో మద్దతు తెలిపారని, ఇంకోరోజు ఆధారాలు లేకుండా తప్పుడు ప్రచారానికి దిగింది. ఈ విధంగా ఇక్కడ కూడా చంద్రబాబు తన రెండు నాలుకల ధోరణి ప్రదర్శించారు. వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తూ వైసీపీ ఎంపీలు మాట్లాడారు. లోక్‌సభలో ఎంపీ మిథున్ రెడ్డి స్పష్టం చేయగా, రాజ్యసభలో ఎంపీ వైవీ సుబ్బారెడ్డి విప్ కూడా జారీ చేశారు. బిల్లుకి వ్యతిరేకంగా ఓటేశారు. కానీ కొన్ని ఊరూ పేరు లేని పత్రికల్లో జగన్ ముస్లింలకు వెన్నుపోటు అంటూ టీడీపీ పెయిడ్ కథనాలు రాయించి ముస్లింలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసింది. రాజ్యసభలో వక్ఫ్ బిల్లుకు మద్దుతుగా వైసీపీ ఓటేసిందని రుజువు చేయాలని ఎంపీ వైవీ సుబ్బారెడ్డి సవాల్ విసిరితే, ఇంతవరకు టీడీపీ నుంచి సమాధానం లేదు. ఈ రోజు ముస్లింలకు జరిగింది. అదేవిధంగా క్రిస్టియన్లకు, సిక్కులకు కూడా ఇటువంటి నల్ల చట్టాలను తెచ్చి అణచివేయాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చూస్తుందని, ఇకనైనా టీడీపీ, జనసేన, కూటమి ప్రభుత్వం యొక్క వైఖరిని పసిగట్టి వీరికి తగిన రీతిలో బుద్ధి చెబుతామని నెల్లూరు మైనారిటీ అధ్యక్షులు సిద్దీక్ తెలిపారు. సమావేశంలో మైనార్టీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సయ్యద్ హంజా హుస్సేనీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖలీల్ అహ్మద్, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ సిద్దిక్, కార్పొరేటర్లు కరిముల్లా, సత్తార్, రాష్ట్ర అధికార ప్రతినిధి మైనారిటీ విభాగం సయ్యద్ సలీం,జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ మునవర్, సయ్యద్ అలీం, షాకీర్, షేక్ మీరా, షేక్ హంషీద్ అలీ, రావూఫ్, జాకీర్, అలీమ్, అబ్దుల్‌రజాక్, గయాజ్ తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే కావ్య సొంత నిధులతో..

## గ్రంధి కాంస్య విగ్రహ నిర్మాణం పరిపూర్ణం

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే కావ్యపై ఆర్య వైశ్యులతోపాటు పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు ఏవైనా అభివృద్దే లక్ష్యంగా నాలుగు దశాబ్దాలు కావలిని ఏలిన నేత గ్రంధికి లభించిన ఆత్మీయ గౌరవంగా రాజకీయ వర్గాలు కొనియాడుతున్నాయి. 1999-2004 మధ్య జన్మభూమి పథకంలో సీసీ రోడ్ల నిర్మాణంలో రాష్టంలోనే కావలి పట్టణం ప్రథమ స్థానంలో నిలిపిన గ్రంధి.. నాటి సీఎం చంద్రబాబు నుంచి ఎన్నో ప్రశంసలు, అవార్డ్ అందుకున్న విషయాన్ని అభిమానులు గుర్తు చేసుకుంటున్నారు. విపక్షంలో ఉండి కూడా అభివృద్ధి ఎలా చేయాలో చేసి చూపిన గ్రంధి నేటితరం నాయకులకు ఆదర్శప్రాయుడని పలువురు కొనియాడుతున్నారు. కావలి పట్టణానికి తను కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చిన ఘనత కూడా ఆయనదేనని, అంతే కాకుండా కావలి పట్టణ ప్రజలకు ఏ అవసరం వచ్చినా.. 'నేనున్నాను' అని భరోసాని కల్పించే వ్యక్తి గ్రంధి అని, అలాంటి వ్యక్తి విగ్రహాన్ని ప్రతిష్టించడంలో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి చూపిన చొరవ ఉన్నతమైందని కావలి పట్టణ ప్రజలు, ఆర్య వైశ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### వైసీపీ కార్యాలయంలో

## బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి

(మొదటి పేజీ తరువాయి)

భారత మాజీ ఉప ప్రధాని 'బాబు జగ్జీవన్ రామ్' జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పిస్తున్నాము. బాబూ జగ్జీవన్‌రామ్ స్ఫూర్తితో ముందుకెళుతూ ఆయన ఆశయ సాధనకు జగన్ కృషి చేస్తున్నారన్నారు. కానీ నేటి ప్రభుత్వం ఆయన ఆశయాలు పక్కన పెట్టి విధ్వంసాలు చేస్తూ అణగారిన వర్గాలపై అక్రమ కేసులు పెడుతూ వేధిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వ రాక్షస పాలన ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. దళితులకు అత్యున్నత పదవులు కల్పించిన సీఎంగా జగన్ చరిత్ర సృష్టించారన్నారు. ప్రతి దళితుడు తలెత్తుకు తిరిగేలా నిలిపిన వ్యక్తి ఆయన, అవకాశం ఇస్తే ఆకాశమే హద్దుగా నిరూపించి మమ్మల్ని సమాజంలో నిలబెట్టారన్నారు. అంబేద్కర్, జగ్జీవన్ ఆశయాలను జగన్ పాటించారని, కూటమి ప్రభుత్వం దళితుల పట్ల అవలంభిస్తున్న వివక్షకు త్వరలో చరమగీతం పాడుదామని, మళ్ళీ జగన్ నాయకత్వం రాష్ట్రానికి అవసరమన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు పోతురాజు చంద్రశేఖర్, సురేష్‌రెడ్డి, శివప్రసాద్, ఇంద్రసేనగౌడ్, గోపాల్ పాల్గొన్నారు.

# బుచ్చి పట్టణాభివృద్ధి నా బాధ్యత



(మొదటి పేజీ తరువాయి)

పక్కనే వాటర్ పైప్‌లైన్ ఉన్న కారణంగా కలుషిత నీళ్లు తాగునీటి పైప్‌లైన్స్‌లో కలుస్తున్నాయని, వీలైనంత త్వరగా కొత్త వాటర్ పైప్‌లైన్ వేసేందుకు కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. బెజవాడ గోపాల్ రెడ్డి నగర్, బ్రాహ్మణ వీధి, 6వ వార్డులోని కోటేశ్వరరావు నగర్, సన్‌షైన్ హాస్పిటల్ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్లు, డ్రైన్ల సమస్యలకు శాశ్వత పరిష్కారానికై కృషి చేస్తానన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులుగా ఉన్న కౌన్సిలర్లు పారిశుధ్యం తదితర ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో బుచ్చి మున్సిపల్ కమీషనర్ బాలకృష్ణ, ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, వైస్ ఛైర్మన్లు యరటపల్లి శివ కుమార్ రెడ్డి, నస్రీన్ ఖాన్, కౌన్సిలర్లు షేక్ రహమత్ బాషా, తాళ్ల వైష్ణవి, అందే ప్రత్యూష, కత్తి నాగరాజు శ్రీదేవిలతో పాటు టీడీపీ నాయకులు ఎంవీ శేషయ్య, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ విద్యార్థిని మిస్సింగ్ కేసుపై ఆందోళన



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు సర్కిల్ పరిధిలోని ఏఎస్ పేట మండలం రాజవోలు గ్రామానికి చెందిన ఓ డిగ్రీ విద్యార్థిని మిస్సింగ్ కేసు వివాదాస్పదంగా మారింది. తమ అమ్మాయి తప్పిపోయి నెల రోజులు పైగా అవుతున్న ఏఎస్ పేట పోలీసులు స్పందించకపోవడంతో శనివారం బాధితులు వారి బంధువులు రాజవోలు గ్రామస్తులు ఆత్మకూరు డిఎస్పీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు.. తమ బిడ్డ ఆచూకీ పై ఏఎస్ పేట పోలీసులు సరిగా స్పందించక పోవడంతో తమ అమ్మాయి ఆచూకీ కనుగొనాలని డీఎస్పీకి విజ్ఞప్తి చేసేందుకు వచ్చారు. సమయానికి డిఎస్పి లేకపోవడంతో వారు అక్కడే ఆందోళన చేసేందుకు సిద్ధమయ్యారు. విషయం తెలుసుకున్న ఆత్మకూరు సిఐ గంగాధర్, ఎస్ఐ జిలానిలు వెంటనే డిఎస్పీ కార్యాలయం వద్దకు వచ్చి వీరితో మాట్లాడి విషయం తెలుసుకున్నారు. నెల రోజులకు పైగా తమ బిడ్డ ఆచూకీ తెలియక అసలు ఎక్కడ ఉందో, బ్రతికి ఉందో లేదో అనే విషయం కూడా తెలియని పరిస్థితిలో ఉన్నామని వెంటనే తమ బిడ్డ ఆచూకీ కనుగొని తమకు అప్పగించాలని వారు వేడుకున్నారు. వెంటనే వీరి విజ్ఞప్తిని స్పందించిన సీఐ గంగాధర్ అమ్మాయి ఆచూకీ కనుగోనేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సిఐ గంగాధర్ చెప్పిన హామీ తీరుపై తాము సంతృప్తి చెంది తిరిగి తమ గ్రామానికి వెళ్తున్నామని నాలుగు రోజుల తర్వాత తమ బిడ్డ ఆచూకీ తప్పక తెలుస్తుందనే నమ్మకంతో ఉన్నామని తెలుపుతూ అక్కడ నుండి బయలుదేరి ఊరికి వెళ్ళిపోయారు.

# వాడ వాడల బాబు జగజీవన్ రావుకు ఘనంగా నివాళి



**కావలి, మేజర్‌న్యూస్ :** బాబు జగజ్జీవన్ రావ్ జయంతి వేడుకలను కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి టీడీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించి మొదటిగా ఆయన చిత్రపటానికి పోలవరం లేసి నివాళులర్పించారు. అనంతరం కావలి ట్రంకురోడ్లో ఉన్న బాబు జగజీవన్ రావ్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం మాట్లాడుతూ.. అంట అంటరానితనాన్ని రూపుమాపాలని అణగారిన వర్గాలకు రాజకీయ ఆర్థిక సామాజికంగా సమాన హక్కులు కల్పించాలని దృఢ సంకల్పంతో వారి జీవితాన్ని దేశానికి అంకితం చేసిన మహానుభావుడు బాబు జగజీవన్ రావు అని తెలిపారు. సుమారు 40 సంవత్సరాల పాటు కేంద్ర మంత్రిగా ఉప ప్రధానిగా వివిధ కమిటీలకు చైర్మన్గా దేశ నికి సేవలందించారని తెలిపారు. 1960లో జన్మించిన బాబు జగజ్జీవన్ రావు స్వతంత్ర సమరంలోను కీలక పాత్ర పోషించారని తెలిపారు. అలాగే 1930లో అంటరానితనాన్ని రూపుమాపేందుకు ఉద్యమాన్ని ప్రారంభించి 1935లో డిప్రెషడ్ క్లాసెస్ సమస్యను దేశవ్యాప్తంగా ప్రాచుర్యంలోకి తీసుకువచ్చారన్నారు.వారి పోరాటం వల్లనే భారత రాజ్యాంగంలో రిజర్వేషన్లకు బలమైన పునాది ఏర్పడిందని తెలిపారు. కావలిలో ఆయన స్మారక స్థూపాన్ని భవనాన్ని నిర్మించనున్నట్లు అలాగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనాన్ని కూడా నిర్మించనున్నట్లు తెలిపారు. వీటితోపాటు లైబ్రరీని ఏర్పాటు చేసి బాబు జగజీవన్ రావు జీవిత చరిత్ర అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు ఏప్రిల్ నెల త్రిమూర్తుల జన్మ మాసంగా భావించాలని తెలిపారు. ముగ్గురు మహానుభావుల ఆసియా సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డిఓ సన్వంశీకృష్ణ తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు రాష్ట్ర కార్యదర్శులు మలిశెట్టి వెంకటేశ్వర్లు, మొగిలి కల్లయ్య, కండ్లకుంట మధుబాబు నాయుడు, పోట్లూరు శ్రీనివాసులు, పోతుగంటి శ్రీకాంత్, ఏపూరి చంద్రశేఖర్, దావులూరి దేవకుమార్, బేగం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. వీరితో పాటు ఎంఆర్పిఎస్ నాయకులు బాబు జగజ్జివన్ రావు జయంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే కావలి ఆర్డిఓ కార్యాలయంలో మున్సిపల్ కార్యాలయంలో, మండల రెవెన్యూ కార్యాలయం వాడవాడలా ఘనంగా బాబు జగజీవన్రావు జయంతి వేడుకలను నిర్వహించారు.

# నెల్లూరులో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** భారత మాజీ ఉప ప్రధాని, గొప్ప సంఘ సంస్కర్త డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు, పలువురు ప్రముఖులు ఘనంగా నివాళులర్పించారు. శనివారం నగరంలోని వేదయపాలెంలో గల జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని, సామాజిక న్యాయం కోసం జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం వెలకట్టలేనిదని కలెక్టర్ ఆనంద్ అన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ డీడీ శోభారాణి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసులు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య, బద్దెపూడి గిరి, బోనబోయిన ఆదిశేషయ్య, పందిటి సుబ్బయ్య, కుడుముల సుబ్బారావు, మాతంగి కృష్ణ, గుంటి కృష్ణయ్య, రవి రాఘవేంద్ర, ఆనంద రావు తదితరులు పాల్గొన్నారు.



# మానవాళికి శ్రీరాముని జీవితం ఆదర్శప్రాయం

**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** ధర్మం, సేవ అనే గుణాలతో కూడిన శ్రీరాముని బాట మానవాళికి శ్రీరాముని జీవితం ఆదర్శప్రాయం అని టీడీపీ మండల అధ్యక్షులు చంద్ర మధుసూదన్ రావు అన్నారు. శ్రీరామ నవమి పర్వదినము సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు చంద్ర మధుసూదన్ రావు, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఎ, ఉమ్మడి నాయకులకు కార్యకర్తలకు, అధికారులకు, ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చంద్ర మధుసూదన్ రావు మాట్లాడుతూ శ్రీ సీతారాముల చల్లని దీవెనలతో ప్రజలందరూ పాడిపంటలు, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలి. ప్రజల కష్టాలను తమ కష్టాలుగా భావించి పాలించిన వారే నిజమైన పాలకులని శ్రీరాముడు లోకానికి చాటిచెప్పారు. ప్రజలందరికీ శ్రీరాముడిని చల్లని దీవెనలు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షిస్తూ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు.

## వైసీపీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు



**కావలి, మేజర్‌న్యూస్ :** పట్టణంలో మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి ఆదేశాలమరకు వారి క్యాంపు కార్యాలయంలో బాబు జగజ్జీవన్ రావ్ జయంతి వేడుకలను నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దేశానికి వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ మారిటైమ్ దినోత్సవం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కృష్ణపట్నం పోర్టులో శనివారం ఘనంగా 62వ జాతీయ మారి టైం దినోత్సవం నిర్వహించారు. ఈ సంవత్సరం వేడుకల థీమ్ 'సమృద్ధి సాగర్-విక్షిత్ భారత్ యావం నీల్ ఆర్థ్ ఔర్ హారిత్ వికాస్ కే లై యువ', ఇది భారతదేశంలో సంపన్నమైన సముద్ర రంగం, నీలి ఆర్థిక వ్యవస్థ మరియు హరిత వృద్ధి అభివృద్ధిలో యువత పాత్రను హైలైట్ చేస్తుంది. మ్యారిటన్ దినోత్సవ సందర్భంగా ఆదాని కృష్ణపట్నం పోర్టు ఉద్యోగులు కేకును కట్ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలోఅదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ ఉద్యోగులు, కార్మికులు, ఇండియన్ కోస్ట్ గార్డ్, మెరైన్ పోలీస్, కస్టమ్స్, షిప్ మాస్టర్స్, వెస్సెల్ ఏజెంట్లు పాల్గొన్నారు.

**సాయంత్రం 6.10 నుండి 7.50 మధ్య**

# సీతారాముల కళ్యాణం

**▸ జ్యోతిష శిరోమణి డాక్టర్ జీవీబీ మురళీకృష్ణ**



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా సీతారాముల కళ్యాణం సాయంత్రం 6:30 నుండి 7 గంటల 50 నిమిషాల మధ్య విశేషంగా జరుపుకోవాలని జ్యోతిష శిరోమణి డాక్టర్ జీవీబీ మురళీకృష్ణ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడారు. నవమి ఘడియలు రాత్రి 7.22 నిమిషాల వరకు ఉంటాయని తెలియజేశారు. ఈనెల ఆరో తేదీన శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరుపుకోవాలని ఆయన పేర్కొన్నారు. జ్యోతిష శిరోమణి కొన్ని వివరాలు సమగ్రంగా తెలిపారు. చైత్ర శుద్ధ నవమి శ్రీరామనవమి అన్నారు. నవమి ఘడియలు సూర్యోదయం పూర్వం నుండే ప్రారంభమై రాత్రి 7.22 నిమిషాల వరకు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల వీధి మండపంలో శ్రీరామ చిత్రపటాలు ఏర్పాటు చేసుకోవడం అదేవిధంగా నివాస గృహాల్లో, ఆలయాల్లో పూజలు ఆరంభించుటకు ఉదయం 9.07 నిమిషాల నుండి9.19 నిమిషాల మధ్య, అదేవిధంగా ఉదయం 11.42 నిమిషాల నుండి 11.54 నిమిషాల మధ్య విశేష శుభ సమయం అన్నారు. హిందువులందరూ ఓం శ్రీ రామ జయ రామ జయ జయ రామ అంటూ ఈ మంత్రం 108 సార్లు జపించి అర్చన చేసి పానకం, వడపప్పు నివేదించి విసనకర్రలు పంచాలని జ్యోతిష శిరోమణి అన్నారు.

## జగజ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమం

**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బాబు జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతి కార్యాలయము నందు శనివారం కమీషనర్ బాబు జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బారతదేశంకు అయన చేసిన సేవలలను స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# ముస్లింలను బీజేపీ మోసం చేస్తుంది

● వక్ఫ్ బోర్డు సవరణ బిల్లులో బోలేడన్ని లొసుగులు ● జేపీసీ జిల్లా అధ్యక్షుడు ఎండి ఇలియాస్ వెల్లడి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** బిజెపి ప్రభుత్వం మోసపూరితంగా పెట్టిన వక్ఫ్ సవరణ బిల్లులో బోలెడన్ని లొసుగులు ఉన్నాయని భారత రాజ్యాంగ పరిరక్షణ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షుడు ఎండి ఇలియాస్ ఆరోపించారు. శనివారం జిల్లా జర్నలిస్ట్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సవరణ బిల్లు-2025 పార్లమెంటు ఆమోదం పొందింది. గతంలో ఉన్న వక్ఫ్ చట్టం, 1995'కు సవరణలు చేసిన ఈ కొత్త బిల్లులో బోలెడన్ని లొసుగులు, మోసాలు ఉన్నాయని పేర్కొన్నారు. హిందూ మతం జోలికి ఎవర్నీ రానివ్వమని చెప్పే నేతలు చాలా చాకచక్యంగా ముస్లింలను బలహీనపరిచే విధంగా ఉందని పేర్కొన్నారు. వక్ఫ్ భూములకు సర్వే నిర్వహించే అధికారం వక్స్ కమిషనర్ నుంచి కలెక్టర్కు బదిలీ అయిందని వివరించారు. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న వక్ఫ్ ఆస్తికి సంబంధించిన వివాదంలో కలెక్టర్ నిర్ణయాన్ని పరిగణనలోకి తీసుకుంటారని కలెక్టర్ నిర్ణయమే ఫైనల్ అయినప్పుడు ఇక ఎవరూ ఏమీ మాట్లాడడానికి లేదని. ఆయన అవునంటే అవును, కాదంటే కాదన్నారు. కేంద్ర, రాష్ట్ర వక్ఫ్ బోర్డులో సభ్యుల్లో ఇద్దరు ముస్లిమేతరులు ఉండొచ్చనే అవకాశం ఇచ్చారు. హిందూ దేవాలయాల బోర్డులో మాత్రం ఇలా ఇతర మతస్తులు ఉండాలన్న నిబంధన లేదని చెప్పారు. బోర్డులో తప్పకుండా ఇద్దరు మహిళలు ఉండాలన్న నిబంధన గతంలో ఉండేది. ఈసారి దాన్ని కొనసాగిస్తూనే, ముస్లిం సభ్యుల్లో ఇద్దరు మహిళలు ఉండాలన్న నిబంధన ప్రవేశపెట్టారు. కేంద్రం ఉద్దేశం ప్రకారం, ఏదైనా నిర్ణయం తీసుకోవాల్సిన సమయంలో ఈ ఇద్దరు ముస్లిం మహిళలు బోర్డులోని ముస్లిమేతర పురుష సభ్యులతో గట్టిగా వాదించలేరని, కాబట్టి వారి నిర్ణయాలు పెద్దగా చెల్లుబాటు కావని భావిస్తోంది. రాష్ట్ర వక్ఫ్ బోర్డుకు ఒక సీఈవోను నియమించాలి. గతంలో ఈ సీఈవో ముస్లిం అధికారి ఉండాలన్న నిబంధన ఉండేది. కానీ ప్రస్తుతం ఆ నిబంధన మారింది. ఏ మతానికి చెందినవారైనా సీఈవోగా ఉండొచ్చు. అంటే ముస్లింల సంస్కృతి, చరిత్ర, వారి జీవనవిధానం గురించి ఏమీ తెలియని వ్యక్తి బోర్డుపై అజమాయిషీ చేయొచ్చు. కానీ దేవాలయాల బోర్డులకు మాత్రం కేవలం హిందువులే ఈవోలుగా ఉంటున్నారని చెప్పారు. ఈ భూములకు సంబంధించి ఏవైనా సమస్యలు, వివాదాలు వస్తే పరిష్కరించుకునేందుకు ట్రిబ్యూనల్ ఉంది. అందులో ఒక న్యాయమూర్తి, మెజిస్ట్రేట్ స్థాయి అధికారి, ముస్లిం చట్టాలు తెలిసిన ఓ నిపుణుడు 'ఉండేవారు. ప్రస్తుతం ముస్లిం చట్టాలు తెలిసిన ఓ నిపుణుడు ఉండాలన్న నిబంధన తీసేశారు. అంటే వక్ఫ్ భూముల వివాదాలకు పరిష్కరించడానికి కేవలం హెరీదాలు తప్ప మతచట్టాలు తెలియాల్సిన అవసరం లేదని ఈ కొత్త చట్టం తీర్మానించేసింది. ఈ ట్రైబ్యూనల్ నిర్ణయం కూడా ఫైనల్ కాదని 90 రోజుల్లో హైకోర్టులో అప్పీల్ చేయవచ్చని పేర్కొంది. వక్ఫ్ బోర్డులో ఉంటున్న వ్యక్తి ముస్లిం కాకపోతే అయ్యని తొలగించే అధికారంలో గతంలో ఈ చట్టంలో ఉండేది. ప్రస్తుతం ఆ అంశాన్ని యథాతథంగా కొనసాగిస్తూనే, బోర్డులో ముస్లిమేతరులు మెజారిటీగా ఉండొచ్చనే విషయం దొడ్డి దారిన చేర్చడం పట్ల ముస్లింలు తీవ్ర అసంతృప్తికి గురవుతున్నారు. ఒక వ్యక్తి ఐదేళ్ల పాటు ఇస్లాంను పాటించి, ఆస్తిపై యాజమాన్య హక్కు ఉంటేనే అతను దాన్ని వక్స్ పేరిట దానం చేయగలడనే నిబంధన తెచ్చారు. అయితే ఐదేళ్ల పాటు ఇస్లాంను పాటించడం వెనుక అర్థమేమిటని ప్రశ్నించారు. ఈ రకంగా కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి, మిత్రపక్షాలు ముస్లింలను సాంస్కృతికంగా ఆర్థికంగా దెబ్బకొట్టేందుకు గతంలో ఉన్నటువంటి కాస్త పటిష్టమైన వక్ఫ్ చట్టాన్ని నీరు గారుస్తూ, ముస్లింలు మాత్రమే సభ్యులుగా ఉండాల్సిన వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరులను మెజారిటీ సభ్యులుగా నియమించే విధంగా గత చట్టాన్ని సవరించడం రాజ్యాంగం ప్రసాదించిన మత స్వేచ్ఛ మత సంస్థల హక్కులకు పూర్తిగా విరుద్ధం. ప్రధానంగా ముస్లింలు ఓట్లు వేసి సెక్యులర్ నాయకులు అని నమ్మకం పెట్టుకున్న నితీష్ కుమార్, చంద్రబాబు నాయుడు ఇద్దరూ ఈ బిల్లుకు మద్దతు ఇవ్వడం అత్యంత శోచనీయం. ఇప్పటికైనా ఈ బిల్లుకు మద్దతు ఇచ్చిన రాజకీయ పార్టీలు పునరాలోచించుకొని బిజెపిపై వత్తిడి తెచ్చి ఈ బిల్లును చట్టం కానీయకుండా చేస్తారని ఆశిస్తున్నాం. ఇటువంటి రాజ్యాంగ వ్యతిరేక చర్యల వల్ల దేశంలోని మైనారిటీలు అభద్రతాభావానికి లోనైతే అది దేశ సంక్షేమానికి మంచిది కాదని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో సయ్యద్ నవీద్ అహ్మద్, సయ్యద్ షకీల్ అహ్మద్, షేక్ అబ్దుల్ కరీం, జాకీర్, అన్వర్ బేగ్, అబ్దుల్ గని, సర్దార్ తధితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాఠశాల వారోత్సవం



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** వరికుంటపాడు మండలంలోని తూర్పు బోయమడుగుల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం వార్షికోత్సవ మహెూత్సవాలు ప్రధానోపాధ్యాయులు రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు ఆధ్వర్యంలో మండల శాఖ అధికారి షేక్ మస్తాన్ వలి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షులు చంద్ర మధుసూదన్ రావు, మాజీ మండల అధ్యక్షులు చంద్ర వెంకయ్య, తెలుగు యువత అధ్యక్షులు ముజే లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చంద్ర మధుసూదన్ రావు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలు బాగా పనిచేస్తున్నాయని, నాణ్యమైన విద్యతో పాటు సామాజిక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులలో చదువుతోపాటు క్రమశిక్షణ ప్రభుత్వ పాఠశాలల్లో లభిస్తుందని, ప్రభుత్వ పాఠశాలలు పటిష్టంగా పనిచేస్తున్నాయని అన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ మాట్లాడుతూ.. సరస్వతిపూజ శుభ సందర్భంగా, మా పాఠశాల ఉత్సాహభరితమైన వేడుకలతో సజీవంగా మారిందని, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి కళల దేవతను గౌరవించడానికి ఆనందకరమైన ఉత్సవాలలో ఐక్యమయ్యి.భక్తి స్ఫూర్తితో ప్రతిధ్వనించే మంత్రముగ్ధులను చేసే సంగీత ప్రదర్శనతో రోజు ప్రారంభమైందని, తరువాత పారాయణం జరిగిందని, ఇక్కడ విద్యార్థులు పవిత్ర శ్లోకాలపై వారి వాక్చాతుర్యం, పాండిత్యాన్ని ప్రదర్శించారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా భారత మాజీ ఉప రాష్ట్రపతి డా. బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా విద్యాశాఖ అధికారి షేక్ నాగూర్‌వల్లి, రాజకీయ నాయకులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి నాగూర్ వలి మాట్లాడుతూ.. అణగారిన వర్గాల కోసం బాబూ జగ్జీవన్ రామ్ పోరాటం చేశారని కొనియాడారు.దేశ స్వాతంత్ర్యం కోసం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శనేత జగ్జీవన్ రామ్ అని అన్నారు. దేశానికి ఆయన చేసిన సేవలు నిరుపమానవని అభివర్ణించారు. దళితుల అభ్యున్నతికి జగ్జీవన్ రామ్ ఎనలేని కృషిచేశారని ఉద్ఘాటించారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరం కృషిచేద్దామని అన్నారు. జగ్జీవన్ రామ్ ఆశయాలకు అనుగుణంగా వెనుకబడిన వర్గాలు ఉన్నత స్థానంలో ఉండాలని కోరుకున్నారు. విద్యార్థులు విద్యలో ప్రతిభ ఘనపరిచిన వారికి మొదట, ద్వితీయ బహుమతులు ఉపాధ్యాయులు చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు బహుకరించారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇన్‌చార్జ్ పోదా మాధవరావు, మైనంపాటి మాల్యాద్రి, మహిళా నాయకురాలు మాగంటి శాంతమ్మ, గ్రామ బూత్ కన్వీనర్ పావులూరి పుల్లయ్య, గ్రామ అధ్యక్షులు నాదెండ్ల నారయ్య, యువ నాయకులు మాగంటి మాలకొండయ్య, పావులూరి నారాయణ, ఏనుగంటి నరేంద్ర, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, విద్యా కమిటీ చైర్మన్, ఉప చైర్మన్, కమిటీ నెంబర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన తహసిల్దార్



**కావలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ఎండల తీవ్రత రోజుకి పెరిగిపోతుండడంతో కావలి పట్టణంలోని పెద్దపావని బస్టాండ్ సెంటర్లో మాజీ సైనిక అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రామాల నుంచి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చాలని ఒక మంచి లక్ష్యంతో వారు చలివేంద్రను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కావలి మండల తాసిల్దార్ శ్రావణ్ కుమార్ చలివేంద్రను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. బాబు జగజ్జివన్ రావు జయంతి సందర్భంగా ఈ చలివేంద్రను మంచి ఉద్దేశంతో గ్రామాల నుండి వచ్చే ప్రజలకు, ప్రయాణికులకు చలివేంద్రం ఏర్పాటు చేయడం వారి దాహార్తి తీర్చడం గొప్ప విషయమని వారు తెలిపారు. అలాగే ఈ మహెూన్నత వ్యక్తి జయంతి సందర్భంగా ఈ కార్యక్రమం గొప్ప విశేషమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు పాల్గొన్నారు.

## మంత్రి పార్థసారథిని సన్మానించిన ఏఎస్ పేట నేతలు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథిని ఏఎస్ పేట మండల తెలుగుదేశం పార్టీ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు నెల్లూరు పర్యటనకు విచ్చేసిన మంత్రి కొలుసు పార్థసారథి దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నివాసానికి వచ్చారు ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథిని ఏఎస్ పేట మండల టీడీపీ కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు అల్లంపాటి మాధవరెడ్డి శాలువాలు కప్పి బొకేను అందజేసి సన్మానించారు.

## వీఎస్‌యూలో జగ్జీవన్ రామ్ జయంతి



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** భారత స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయ పరిరక్షకుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతిని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యాకల్టీ ఆఫ్ సైన్స్ డీన్ ఆచార్య జి.విజయ ఆనంద కుమార్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాజిక సమానత్వం కోసం నిరంతర పోరాటం చేసిన మహానేత బాబు జగ్జీవన్ రామ్. అనేక సామాజిక వివక్షలను ఎదుర్కొంటూ, అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన నాయకులు. విద్యార్థులు ఆయన జీవితం నుంచి స్ఫూర్తి పొందాలి. సమాజంలో న్యాయం, సమానత్వం కోసం కృషి చేయాలి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. ఉదయ శంకర్ అల్లం, డా. అనిల్ కుమార్ పాల్గొన్నారు. వారు కూడా విద్యార్థులతో మాట్లాడుతూ.. బాబు జగ్జీవన్ రామ్ జీవితంలోని కీలక ఘట్టాలను వివరిస్తూ, ఆయన చేసిన సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బయోటెక్నాలజీ విభాగానికి చెందిన అధ్యాపకులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జీవితం, ఆయన సందేశాలు విద్యార్థులలో స్ఫూర్తిని నింపడంతోపాటు, సామాజిక న్యాయంపై అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ప్రభావవంతంగా నిలిచింది.

# గొప్ప సంఘ సంస్కర్త డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** స్వాతంత్ర్య సమరయోధులు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం అని మండల అధ్యక్షులు చంద్ర మధుసూదన్ రావు అన్నారు. భారత తొలి దళిత ఉప ప్రధాన మంత్రి, సంఘ సంస్కర్త డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా వరికుంటపాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం కార్యాలయ సిబ్బంది, ఉమ్మడి కూటమి నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి ఓటమి నాయకులు మండల అధ్యక్షులు చంద్ర మధుసూదన్ రావు, మాజీ మండల అధ్యక్షులు వెంకయ్య, తెలుగు యువత అధ్యక్షులు ముజే లక్ష్మీనారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు తాతపూడి లాబాన్, నూనె ప్రసాద్, మాజీ ఎంపిటిసి ఆరోను, ఎమ్మార్పీఎస్ నాయకులు తాతపూడి డేవిడ్, బక్క శ్రీను, కొండేపోగు ప్రసాద్, తాతపూడి మోషేలు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చంద్ర మధుసూదన్ రావు మాట్లాడుతూ బీహార్ రాష్ట్రం జోధ్పూర్ జిల్లా చందువా గ్రామంలో 1908లో జన్మించిన ఆయన కలకత్తా యూనివర్సిటీలో బీఎస్సీ చదివిన ఆయన భారతదేశ స్వతంత్ర సమరయోధుడిగా, సంఘసంస్కర్తగా ఎన్నో ఉన్నత పదవులను అలంకరించి పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం పాటుపడిన ఆయన భారతదేశ మాజీ ఉప ప్రధానిగా దేశ చరిత్రలో నిలిచారని మండల అధ్యక్షులు చంద్ర మధుసూదన్ రావు కొనియాడారు. అనంతరం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తాతపూడి డేవిడ్ మాట్లాడుతూ.. సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమ కోసం అలుపెరుగని కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త అని ఆయన కొనియాడారు. బీహార్ లోని వెనుకబడిన వర్గాల నుండి వచ్చిన జగ్జీవన్ రామ్ భారత పార్లమెంటులో 40 ఏండ్లపాటు వివిధ మంత్రి పదవులను నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా దేశానికి ఎనలేని సేవలను అందించారని కొనియాడారు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యారని, ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్మించి బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి తీవ్రమైన కృషి చేశారని ఆయన సేవలను గుర్తు చేశారు. బాబూ జగ్జీవన్ రామ్ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమ కోసం అలుపెరుగని కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి నాగూర్ వలి, సీనియర్ అసిస్టెంట్ వెంకటాద్రి, జనసేన పార్టీ మండల అధ్యక్షులు రసూల్, బూత్ ఇన్‌చార్జ్ పొద మాధవరావు, క్లస్టర్ ఇన్‌చార్జ్ పోక మహేష్, మాజీ ఉప సర్పంచ్ సుంకర రాధా, లింగం మాల కొండయ్య, కొనిగిపోగు వెంగయ్య, ఆరికొండ వెంకటరత్నం, పేరం సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి




**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం బుచ్చి మండల కమిటీ ఆధ్వర్యంలో ఆటో కార్మికుల సభ్యత్వనమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కోలగట్ల సురేష్ మాట్లాడుతూ.. ఈ జిల్లాలో దాదాపుగా 50వేల ఆటోలను నమ్ముకుని కార్మికులు జీవనం సాగిస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వకానీ, ఇప్పుడు అధికారంలో వున్న కూటమి ప్రభుత్వాలు ఆటో కార్మికులపై జీవో నెంబర్ 21 పేరుతో ఆర్థిక భారాన్ని మోపుతూ ఆర ఇబ్బందులు పెడుతున్నాయి. గత ప్రభుత్వం ఆటో కార్మికులకు ఏర్పాటు చేసిన వాహన మిత్ర పథకాన్ని, అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం గౌరవనీయులైన ఇంతవరకు అమలు చేయలేదు. అంతేకాకుండా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.జిల్లా అధ్యక్షులు మారుబోయిన రాజ మాట్లాడుతూ.. ఈ మధ్యకాలంలో రవాణా రంగం పై కేంద్ర ప్రభుత్వం కఠినమైన శిక్షలతో కూడిన చట్టాన్ని తీసుకొచ్చి రవాణా రంగాన్ని నిర్వీర్యం చేసే విధంగా ప్రయత్నం చేస్తూ ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు అప్పగించే ప్రయత్నం చేస్తుంది. అందులో భాగంగా వాహనాలకు ఫిట్నెస్ సర్టిఫికేషన్ ఇచ్చేటటువంటి బాధ్యతను ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించి ఆర్టిఏ కార్యాలయాలను కూడా నిర్వీర్యం చేసేటటువంటి ప్రయత్నం చేస్తున్నది. దీనివలన జిల్లాల్లో ఉండే ఆర్టిఏ కార్యాలయాలను కూడా సర్టిఫికెట్లు ఫిట్నెస్ అధికారం కోల్పోతాయన్నారు. కాబట్టి వాహనాల సెన్సార్ ట్రాకింగ్ పద్ధతిని రద్దు చేయాలని లేని పక్షంలో వాహనదారులకు అందుబాటులో ఉండే విధంగా గతంలో ఏ విధంగా అయితే ఫిట్నెస్ సర్టిఫికెట్లు మంజూరు చేస్తున్నారో అదే విధంగా మంజూరు చేయాలని ఈ సెన్సార్ ట్రాకింగ్ పద్ధతిని ప్రైవేటు ఏజెన్సీలకు ఇచ్చే విధానాన్ని రద్దుచేసి ప్రభుత్వ అధికారులే నిర్వహించాలని నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జున, షేక్ జానిబాష, ఆటో కార్మిక సంఘం మండల కార్యదర్శి రాదయ్య, రమేష్, ఆటో కార్మికులు సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ 118 జయంతి వేడుకలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శనివారం వింజమూరులోని బంగ్లా సెంటర్‌లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ ఆధ్వర్యంలో ఎంఎస్పి మండల ఇన్‌చార్జ్ గోచిపాతల ఆనంద్ రావు మాదిగలి ఆధ్వర్యంలోడాక్టర్ జగజ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ డీఎంహెచ్ఓ డాక్టర్ మాసిలామణి, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ మాదిగలు పాల్గొన్నారు ముందుగా బంగ్లా సెంటర్లోని డా బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం డా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల కోసం పోరాడిన మహనీయుడు అనగారిన వర్గాల అభ్యున్నతికి తీసుకొచ్చేందుకు పోరాడిన గొప్ప యోధుడని పార్లమెంటేరియన్‌గా చిరస్థాయిగా నిలిచిన నాయకుడు.. అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జనం కోసం తన జీవితాన్ని సంపూర్ణంగా అంకితం చేసిన ఆయన జయంతి ఈరోజు జరుపుకోవడం అన్నది ఈ తరనికి వారి కృషిని తెలియజేయడం అన్నది శుభ పరిణామం అన్నారు. 1908 ఏప్రిల్ 05 తేదీన బీహార్ లోని చాంద్వార్ లో జన్మించారు 50 ఏళ్ల రాజకీయ జీవితాన్ని పూర్తిగా పోరాటానికే అంకితం చేసిన గొప్ప మహనీయుడని అలాంటి నేత జయంతి ఉత్సవాలు జరుపుకోవాలని చాలా సంతోషమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బుదాల ప్రేమ్ దాస్ మాదిగ, టిడీపి ఎస్సీసెల్ మండల అధ్యక్షులు గంగపట్ల వెంగయ్య, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు గంగపట్ల సింహాద్రి మాదిగ, మల్లెల తిరుమలేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మొలబంటి సుధాకర్ మాదిగ, పందిటి రాజేందర్ మాదిగ,గంగపట్ల నాగరాజు మాదిగ, చెంచల రాకేష్ మాదిగ, గొల్లపల్లి చిన పెంచలయ్య మాదిగ, గంగపట్ల మాదవ మాదిగ, బుదాల లక్ష్మణ్ మాదిగ, ఎం.ప్రసాద్ ఎ.నాగేష్, ఎ.చిన సామ్యేల్ మాదిగ, ఎ.వెంకటేష్ మాదిగ, జి.ప్రసన్న, జి.మధన్, జి.హరీష్, జి.వీర రాఘవులు, ఎం.కిశోర్, డి.మస్తాన్ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు కార్యకర్తలు తదితరులు పోల్గొన్నారు.

## ఘనంగా బాబు జగజీవన్‌రాం జయంతి



**బోగోలు, మేజర్‌న్యూస్ :** దేశానికి విశేష సేవలందించిన మహానాయకుడు దళితుల హక్కుల కోసం అహర్నిశలూ పోరాడిన సమానత్వ పోరాట యోధుడు భారత ఉపప్రధానిగా, రక్షణ మంత్రిగా దేశ సేవలో అద్భుతమైన పాత్ర పోషించారు. 2025లో ఆయన 117'వ జయంతిని గుర్తు చేసుకుంటున్నాం. అయన జీవితం యువతకు స్ఫూర్తిగా నిలుస్తోంది. బోగోలు మండల టిడిపి కార్యాలయంలో జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరావు, మండల ప్రధాన కార్యదర్శి లేళ్లపల్లి సుధీర్ బాబు, పోతల సీనయ్య, లక్కాకుల మాధవ రావు, ఇజ్రాయిల్, నాటకరాణి రంగయ్య, ఇందుపూరు రామ్మోహన్‌రెడ్డి, ఆవుల సురేష్, పేరం కృష్ణారెడ్డి, ఎస్కే రఫీ, గనిపినేని నాగరాజు, చిలక జానకి రాములు, జెట్టి రాజేశ్వరి, కుందుర్తి తిరుపతి మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు మర్రిపాడులో సీతారాముల కళ్యాణం



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** స్వస్తి శ్రీ విశ్వావసు నామ సంవత్సర చైత్ర మాసం వసంత రుతువు కృష్ణపక్షం నవమి తిధి శ్రీరామనవమి సందర్భంగా మర్రిపాడు సెంటర్‌లో ఉన్న శ్రీ అభయ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో ఆదివారం సాయంత్రం 6 గంటలకు సీతారాముల కళ్యాణం జరుగుతుందని ఆలయ కమిటీ నిర్వాహకులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆలయం వద్దకు వచ్చినటువంటి భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కావున యావన్మంది భక్తులు కమ నీయమైన కళ్యాణం తిలకించి స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించాలని పేర్కొన్నారు.

## బాబు జగజీవన్ రామ్‌కి ఘన నివాళి



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బాబుజగ్జీవన్ రామ్ సామాజిక న్యాయం సాధనకై జీవితాన్ని అంకితం చేసిన సంఘ సంస్కర్త అంటూ కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కొనియాడారు. జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిబుచ్చి పట్టణంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరంలో ఆయన చేసిన త్యాగాలు అమూల్యమైనవి అన్నారు. కేంద్ర మంత్రిగా వివిధ హోదాల్లో ఆయన దేశానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చి మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, వైస్ ఛైర్మన్ నస్రీన్ ఖాన్, టిడిపి నాయకురాలు పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండల తాసిల్దార్ కార్యాలయంలో శనివారం మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు గురు ప్రసాద్ రమణయ్య రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ‘సింహపురి సింహం’ భయపడినట్టేనా?

## కేసులకు ధీటుగా కాకాణి.. నోటీసుకే పరార్!




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** నిన్నటి వరకూ ‘కేసులు నావెంట నడుస్తాయి’ అంటూ రెచ్చిపోయిన వైసీపీ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి.. ఇప్పుడు నోటీసుల ముప్పుతో మాయమైపోయారు! నిత్యం మీడియా ముందు ఘంటాపథంగా మాట్లాడే నాయకుడు.. ఈసారి మాత్రం కనిపించకుండా పోయినట్టు తెలుగుదేశం నేతలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు.

### ‘అదరను.. బెదరను’ అన్న నేత నేడు ఎక్కడ.?

తెలుగురైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావూరు రాధాకృష్ణమ నాయుడు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, ఏఎంసీ చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ‘కాకాణి గోవర్ధన్ రెడ్డి అక్రమ మైనింగ్ ద్వారా వందల కోట్ల సంపాదన చేశారు. దాని మూలంగా గిరిజనుల ప్రాణాలు నాశనమయ్యాయి. ఇప్పుడీ అక్రమాలకు చట్టం రూపంలో బలమైన సమాధానం రాయబోతున్న సమయంలో ఆయన తప్పించుకుంటున్నారు’ అన్నారు. కాకాణి ప్రస్తుతం విదేశాల్లో ఉన్నారనే వార్తలు వైరల్ అవుతున్నాయని, ఆయనే పార్టీ నేతల మాటలతో ఈ అనుమానాలు బలపడుతున్నాయని టీడీపీ నేతలు పేర్కొన్నారు. ‘ఒక రోజూ నెల్లూరులో ఫోటో పెడతారు.. మరొక రోజూ హైదరాబాద్‌లో. నిశ్శబ్దంలో తలదాచుకుంటూ వాట్సాప్‌లో తొంగి చూస్తున్న నేతగా కాకాణిని ప్రజలు చూస్తున్నారు!’ అంటూ ఎద్దేవా చేశారు. తాటిపర్తి రుస్తుం మైనింగ్ విషయంలో భారీ బ్లాస్టింగ్‌లతో గిరిజనుల జీవితాలు ముప్పులో పడిపోయాయని, అప్పటి ప్రతిపక్ష నేత సోమిరెడ్డి దీన్ని బహిర్గతం చేసినప్పటికీ అధికార వైసీపీ ప్రభుత్వం స్పందించలేదని నేతలు ఆరోపించారు. అధికారులు ఇచ్చిన ఫిర్యాదులపై విచారణ ప్రారంభించిన వెంటనే కాకాణి మాయమవడం శంకిత పరిణామమని పేర్కొన్నారు. ‘సింహపురి సింహం అని బీరు చెప్పుకున్న కాకాణి.. ఇప్పుడు కలుగులో దాక్కుని ఉన్నారు. ఓ నిజమైన నాయకుడు అయితే విచారణకు ఎదురుగా నిలబడి న్యాయం తేల్చుకోవాలి. ప్రజల ప్రాణాల మీద వ్యాపారం చేసిన వారు ఎంతవారికి అయినా శిక్ష తప్పదు’ అంటూ టీడీపీ నేతలు ఘాటుగా హెచ్చరించారు.

# ఘనంగా జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కళాశాలలో శనివారం జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జి.కృష్ణారెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేరొందిన స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త, రాజకీయవేత్త, భారత పార్లమెంటులో 40 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా వ్యవహరించాడని భారత వ్యవసాయాన్ని ఆధునికరించడంలో అతను అందించిన సహకారం మరియు కేంద్ర వ్యవసాయ మంత్రిగా 1974 సంవత్సరం కరువు సమయంలో ఆహార సంక్షోభాన్ని నివారించడానికి ఎంతో కృషి చేశారని విద్యార్థిని విద్యార్థులకు ఉపదేశించారు. అదేవిధంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో, విద్యావనరుల కార్యాలయం, గ్రామపంచాయతీ, అంబేద్కర్ భవనంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గోపికృష్ణ, డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ జి.రమేష్, డాక్టర్ కిషన్ ఎంపిడివో అప్పాజీ, పంచాయితీ డీఈ మాణికుమార్, ఎంఈఓ మస్తాన్ వలి, కరీముల్లా, బయ్యన్న, బొజ్జ నరసింహులు, అశోక్ కుమార్, వినయ్, తిరుపతి, ఏపీఓ శ్రీనివాసులు పాల్గొన్నారు.

# నెల్లూరులో జగ్జీవన్ రామ్ శాశ్వత భవనాన్ని నిర్మించాలి

## సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని ఎస్సీ కార్పొరేషన్ కాంప్లెక్స్‌లో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ శాశ్వత భవనాన్ని నిర్మించాలని సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పందింటి సుబ్బయ్య డిమాండ్ చేశారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని నెల్లూరు నగరం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవన్‌లో పందింటి సుబ్బయ్య మాదిగ, కాకి శ్రీనివాసులు సంయుక్త ఆధ్వర్యంలో జగజ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర పోరాటంలో బాబు జగ్జీవన్‌రామ్ చేసిన పోరాటం మరవలేనిదన్నారు. అట్టడుగు వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసి ఉప ప్రధాని స్థాయికి ఆయన చేరుకున్నారన్నారు. కేంద్ర మంత్రిగా జగ్జీవన్ రావ్ అనేక కీలక పదవులు చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం శేఖర్, కాకుమాని చెంచు రామయ్య, కుడుమల సుబ్బారావు, ఆనందరావు, గురవయ్య, పంగిలి చిన్నయ్య, జీవీ కృష్ణయ్య, డానియేలు, సతీషు దాసు, వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు పల్లాల సునీత, నారాయణమ్మలు పాల్గొన్నారు.

# దేశరాజకీయాల్లో చెరగనిముద్ర వేసిన జగజ్జీవన్‌రామ్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** భారతదేశ రాజకీయాల్లో అనేక పదవులు నిర్వహించి, అనేక పోరాటాలు సాగించి, అనేక సంస్కరణలు ప్రవేశపెట్టిన దేశ మాజీ ఉపప్రధానమంత్రి బాబూ జగజ్జీవన్‌రామ్ చెరగని ముద్ర వేశారని ఆత్మకూరు మోటర్‌వెహికల్ ఇన్స్‌పెక్టర్ ఎం.రాములు పేర్కొన్నారు. శనివారం ఆయన తమ కార్యాలయంలో జగజ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాబూజీ చిత్రపటానికి రాములు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యంలో అనేక అవమానాలు ఎదుర్కొని అంటరానితనాన్ని చవిచూసి ఆటుపోట్ల మధ్య ఉన్నత విద్యనభ్యశించిన బాబూజీ భారతస్వాతంత్ర్య సమరంలో పాల్గొని స్వాతంత్ర్య సమరయోధుడుగా నిలిచారని, ఐదు దశాబ్దాలపాటి ఆయన పార్లమెంట/ మెంబర్‌గా, అనేక కీలకశాఖల కేంద్రమంత్రిగా, భారత ఉపప్రధానికిగా వ్యహరించిన రికార్డు సృష్టించారని రాములు పేర్కొన్నారు. అంటరానితనం నిర్మూలనకు, దళితుల ఓటుహక్కుకోసం, దళితుల అభ్యున్నతికి బాబూజీ ఎనలేని కృషిచేశారని, దేశంలో హరితవిప్లవం సృష్టించారని, దేశ ప్రజలకు తన పదవులద్వారా విశేషసేవలందించారని రాములు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, పలువురు వాహనాల యజమానులు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఉదయం 10:00 గంటలకు నెల్లూరు నగరం పరిధిలోని మైపాడు గేట్ సెంటర్ వద్ద ఏర్పాటు చేయబడిన బిజెపి జెండా ఆవిష్కరణ చేసి అనంతరం బీజేవైఎం నెల్లూరు జిల్లా అధ్యక్షులు గుత్తా అశోక్ నాయుడు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీగా బయలుదేరి ఆత్మకూరు బస్టాండ్ వద్ద గల శ్రీ పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ముగిస్తారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి పాల్గొంటారని, కావున పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు, యువకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## పనులు మీడియా ద్వారా చేయించుకోండని హెచ్చరిక

- సంబంధం లేని వ్యక్తుల విమర్శలను తిప్పి కొట్టిన మహిళలు

**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** కోవూరు నియోజకవర్గం మైపాడు గ్రామం బీసీ కాలనీలో మహిళలు మీడియా సమావేశం నిర్వహించారు. తమ కాలనీలో మురికినీరు చేరడంపై మీడియా సమావేశంలో చెప్పినందులకు సంబంధంలేని వ్యక్తులు కొందరు మీడియా సమావేశం నిర్వహించి మహిళలపై అనుచిత విమర్శలు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. తమ కాలనీ సమస్యపై మీడియాతో చెప్పడంపై ఆ వ్యక్తులు తమ ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఓట్లకు డబ్బులు తీసుకున్నారని మాట్లాడడం నాయకుల లక్షణమా అని వారు ప్రశ్నించారు. ఇకపై పనులను మీడియా ద్వారా చేయించు కోమని హెచ్చరించడం పట్ల మహిళలు ఆగ్రహం వెలిబుచ్చారు. ఎమ్మెల్యే జోక్యం చేసుకొని తమ కాలనీ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. మీడియా సమావేశంలో సంబంధంలేని వ్యక్తుల విమర్శలను మహిళలు తిప్పికొట్టారు.

## టీడీపీ వీరాభిమాని విజయ్ కుమార్ పాదయాత్ర



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం కొండ బిట్రగుంట వాసి తెలుగుదేశం పార్టీ తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ నెల్లూరు పార్లమెంట్ రావి విజయ్‌కుమార్ యాదవ్ సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఏర్పడాలని కావలి ఎమ్మెల్యేగా దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి అధిక మెజారిటీతో గెలుపొందాలని మొక్కుకొని అదేవిధంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర ఎమ్మెల్సీగా ఎన్నికైనందున తన మొక్కును తీర్చుకునేందుకు కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నుండి పెంచలకోన నరసింహస్వామి దేవస్థానం వరకు పాదయాత్రగా కాలినడ వస్తానని మొక్కుకున్నట్లు రావి విజయ్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం పాదయాత్రను ప్రారంభించినట్లు తెలిపారు.

# కాంక్రీట్ పనుల పరిశీలన



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక రాజమోహన్‌రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న భవన నిర్మాణ బెడ్ కాంక్రీట్ పనులను శనివారం ఏపీఈడబ్ల్యూఐడీసీ ఈఈ రమణయ్య, ఏఈ శ్రావణకు మార్లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉషశ్రీ పథకం కింద కళాశాలకు రూ.5కోట్లు నిధులు మంజూరయ్యాయన్నారు. అందులో రూ.3.50 కోట్లతో తరగతి గదులు రూ.0.75 లక్షలతో తరగతి గదుల మరమ్మత్తు పనులు, రూ.0.75లక్షలతో కళాశాలకు ఫర్నీచర్, ల్యాబ్ సౌకర్యం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. భవన నిర్మాణ పనుల్లో నాణ్యతాప్రమాణాలు పాటించేలా చర్యలు చేపడుతున్నామన్నారు. నవంబరు నాటికి భవన నిర్మాణాలు పూర్తవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్లు గడ్డం శ్రీనివాసులు, బొజ్జా శ్రీనివాసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరి ఆరోగ్యమే.. జనతా వాకర్స్ అసోసియేషన్ లక్ష్యం

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** జనతా వాకర్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గ్రీన్ హెూం రియల్ ఎస్టేట్ సంస్థ సహకారంతో స్థానిక చిల్డ్రన్స్ పార్క్ నందు శనివారం ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగినది. పై క్యాంపులో క్రీడాకారులు వ్యాయామకారులు వాకర్స్ అందరూ పెద్దఎత్తున వైద్య పరీక్షలు చేయించుకోవడం జరిగింది. పై కార్యక్రమంలో జనతా వాకర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ముక్కు రాధాకృష్ణ గౌడ్ మాట్లాడుతూ.. జనతా వాకర్స్ అసోసియేషన్, గ్రీన్ హెూమ్ రియల్ ఎస్టేట్స్ సంస్థ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు నందు 350 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించుకోవడం చాలా సంతోషించదగ్గ విషయమని, ప్రజలందరి ఆరోగ్యమే జనతా వాకర్స్ అసోసియేషన్ లక్ష్యమని, అలాగే నగరంలోని 64 పార్కులలో రాబోవు రోజులలో వివిధ అనారోగ్యాలకు సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించి శస్త్ర చికిత్సలు సైతం చేయిస్తామని, మందులు కూడా అందచేస్తామని దానితోపాటు ఆరోగ్యానికి సంబంధించినటువంటి అవేర్నెస్ క్యాంపు లను, సేవా కార్యక్రమాలను తమ సంస్థ నిర్వహిస్తుందని తెలియజేశారు. జనతా వాకర్స్ సభ్యులు పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని విజయవంతం చేసినటువంటి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. గ్రీన్ హెూం డైరెక్టర్ వెంపులూరు భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ.. తమ సమస్త సహకారంతో జనతా వాకర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ముందు ముందు ఎన్నో సేవా కార్యక్రమాలను చేసే దానికి సహాయ సహకారాలు అందిస్తామని అలాగే చిల్డ్రన్స్ పార్కులో ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపు విజయవంతమైందని, అలాగే దీనికి సహకరించిన జనతా వాకర్స్ జిల్లా అసోసియేషన్ శాఖకు కృతజ్ఞతలు



తెలియజేశారు. నెల్లూరు జిల్లాలో జనతా వాకర్స్ అసోసియేషన్ చేసే ప్రతి కార్యక్రమానికి గ్రీన్ హెూం రియల్ ఎస్టేట్ సంస్థ మును ముందు కూడా ముందుండి సహాయ సహకారాలు అందిస్తుందని, ప్రజలందరినీ ఆరోగ్యవంతులను చేసే పనిలో భాగంగా తాము కూడా భాగస్వాములు కావడం ఎంతో సంతోషాన్నిస్తుందని తెలియజేశారు అలాగే క్యాంపులో పాల్గొన్న డాక్టర్స్ ఇతర వైద్య సిబ్బందికి, చిల్డ్రన్స్ పార్క్ మున్సిపల్ సిబ్బందికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనతా వాకర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శులు కాయల మధు, పోలిచెర్ల ఉదయ్ కుమార్, జిల్లా కార్యదర్శులు పైడి చరణ్ తేజ, తనుకు ముని బాబు, ప్రద్యుమ్నారెడ్డి, సభ్యులు జొన్నలగడ్డ అవినాష్ నాయుడు, సుబ్బరాజు, మెపూరు శ్రీనివాసులు, జంపానీ వంశీ గౌడ్, బండ్ల ప్రసాద్ గౌడ్, వేనేటి సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 14వ తేదీన నెల్లూరులో ఎస్టీ వర్గీకరణ భేరీ

## కేసీ పెంచలయ్య యానాది వెల్లడి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోఎస్టీల వర్గీకరణ కు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని యానాది సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసి పెంచలయ్య యానాది డిమాండ్ చేశారు. శనివారం నెల్లూరు లోని వెన్నెలకంటి రాఘవయ్య భవన్ ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన గోడ పత్రికను విడుదల చేసి మాట్లాడారు. రాష్ట్రంలో 37లక్షల గిరిజన జనాభాలో 10లక్షలు యానాది జనాభా 30శాతం ముందంజలో ఉందని తెలిపారు. ఆర్థికంగా రాజకీయంగా సామాజికపరంగా వెనుకబడి ఉందని అందుకు ప్రత్యేక వర్గీకరణ అవసరమని పేర్కొన్నారు. ఎస్టీ వర్గీకరణ సాధించేందుకు ఏప్రిల్ 14వ తేదీన నెల్లూరు జిల్లాలో ఎస్టీ వర్గీకరణ భేరీ సభను ఏర్పాటు చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఎస్టీ వర్గీకరణ బేరీ సభకు పెద్ద సంఖ్యలో యానాదులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. తొలుత వెన్నెలకంటి రాఘవయ్య భవన్ నుంచి వీఆర్సీ వరకూ భారీ ర్యాలీ, అనంతరం టౌన్ హాల్ నందు సభ జరుగుతుందన్నారు. యానాది గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు చేవూరు సుబ్బారావు యానాది మాట్లాడుతూ.. ఎస్టీ వర్గీకరణ భేరీకి తామంతా సంఘీభావం తెలియజేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య, ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు చేవూరు సుబ్బారావు, జిల్లా చైర్మన్ రాపూరు కృష్ణయ్య, జిల్లా అధ్యక్షులు మానికల మురళీ, మహిళా అధ్యక్షురాలు చెంబెటి ఉష, నగర అధ్యక్షురాలు కల్లూరు వరలక్ష్మి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరివీధి సతీష్ చంద్ర, కల్లూరు పెంచలప్రసాద్, వెంకట రమణ పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగజీవన్ రామ్ జయంతి

**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఏప్రిల్ 5 డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలను కోవూరు నియోజకవర్గంలోని ఇందుకూరుపేట మండలం నరసాపురం గ్రామంలో జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ కోవూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోమరిక వెంకటరమణయ్య మాదిగ మాట్లాడుతూ.. 1946లో, ఆయన జవహర్‌లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టారు అని అన్నారు. భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ కార్మిక మంత్రిగా, భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడుగా ఉన్నారని తెలిపారు. ఆయన సామాజిక న్యాయం రాజ్యాంగంలో పొందు పరచబడిందని నిర్ధారించాడరుఅని అన్నారు. అతను భారత జాతీయ కాంగ్రెస్ సభ్యుడిగా నలభై సంవత్సరాలకు పైగా వివిధ శాఖల క్యాబినెట్ మంత్రిగా పనిచేశారని తెలిపారు. ముఖ్యంగా బాబు జగజీవన్ రామ్ 1971ఇండో-పాక్ యుద్ధం జరిగిన సమయంలో భారత రక్షణ మంత్రిగా పనిచేసిన ఫలితంగా బంగ్లాదేశ్ ఏర్పాటుకు సుగమం ఏర్పడిందన్నారు. భారతదేశంలో హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని ఆధునీక రించడంలో ఆయన అందించిన సహకారం, కేంద్ర వ్యవసాయ మంత్రిగా తన రెండు పదవీకాలాల్లో 1974 కరువు సమయంలో, ఆహార సంక్షోభాన్ని నివారించటానికి ప్రత్యేకంగా అదనపు మంత్రిత్వ శాఖను నిర్వహించమని కోరినప్పుడు అంగీకారం తెలుపటం ఎప్పటికీ గుర్తుంచుకోవాల్సిన విషయం అని పేర్కొన్నారు.భారత అత్యవసర స్థితి సమయంలో (1975-77) ప్రధాని ఇందిరాగాంధీకి మద్దతు ఇచ్చినప్పటికీ, 1977 లో కాంగ్రెస్‌ని విడిచిపెట్టి,



జనతా పార్టీ కూటమిలో చేరారు అని తెలియజేశారు.తరువాత కాంగ్రెస్ ఫర్ డెమోక్రసీ పార్టీతో పాటు ఆయన భారత ఉప ప్రధానమంత్రిగా పనిచేశారని (1977-79), తరువాత 1981లో, అతను భారత జాతీయ కాంగ్రెస్ (జె)ను స్థాపించారని తెలియజేశారు. జగజ్జీవన్ రామ్ మరణం తరువాత, ఆయన స్వతంత్ర భారతదేశం మొట్టమొదటి క్యాబినెట్‌లో చివరిగా జీవించి ఉన్న చివరి తాత్కాలిక మంత్రి, జీవించి ఉన్న చివరి సభ్యుడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతినాయకుడు గొల్లపల్లి శ్రీనివాసులు,కోవూరు నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ మొండెం రాజేష్, ఇందుకూరుపేట మండలం అధ్యక్షులు కోమరిక. పరమేష్ మాదిగ, శేషయ్య, బత్రి. ప్రసాద్, బత్రి. వెంకట ప్రసాద్, మావిలా నాగరాజు, బత్రి మునయ్య, బత్రి కిషోర్, బత్రి శివ, బత్రి వెంకటేష్, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగజీవన్ రామ్ 118వ జయంతి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** భారతదేశంలో సామాజిక న్యాయ సాధనకు కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బాబు జగజీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకొని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యన్. రఘురామయ్య, ఆలూరు తిరుపాలు మాట్లాడుతూ.. మన దేశానికి స్వాతంత్రం రాకముందూ, వచ్చిన తరువాత కుల వివక్షకు అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడని, చిన్న తనంలోనే అనేక అవమానాలను ఎదుర్కొని భారతదేశ ఉప ప్రధానిగా, కార్మిక శాఖ మంత్రిగా తనదైన శైలిలో పనిచేసి దేశ అణ గారిన వర్గాల ప్రజలకు అనేక హక్కులను సాధించడంలో కీలక పాత్ర పోషించాడని అలాంటి మహనీయులు సాధించిన హక్కులను నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాలరాస్తూ భారతదేశ రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ ప్రజల హక్కులను అణచివేస్తున్నారని నేడు ఆ మహనీయుని ఆదర్శంగా తీసుకొని కేంద్ర ప్రభుత్వంపై పోరాడాల్సిన అవసరం ఎంతైనా మనపైన ఉందని అప్పుడే మన హక్కులను కాపాడుకోగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు జి.సుధీర్, పచ్చ కిరణ్, పి.విజయకుమార్, శ్రీపతి వెంకయ్య నందిపాటి మాలకొండయ్య, ఎం సుధాకర్, ఎస్‌డి రఫీ, శంషాద్, ఎస్ కే షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సీతారాముల కల్యాణోత్సవం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక బ్రాహ్మణవీధిలో వెలసి ఉన్న శ్రీఆంజనేయస్వామి ఆలయంలో, సుద్దభావి వీధిలో ఉన్న రామాలయంలో ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా స్వామివారి కల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కల్యాణోత్సవానికి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులవ్వాలని వారు కోరారు.

## బడుగు జనగళం జగ్జీవన్ రామ్



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** భారతదేశ మొట్టమొదటి కార్మిక శాఖ మంత్రిగా, రాజ్యాంగ రూపశిల్పిలలో ఒకరిగా, వ్యవసాయ, రైల్వే, రక్షణ శాఖ మాత్యులుగా సుదీర్ఘకాలం సేవలందించిన బాబు జగ్జీవన్ రామ్ బడుగుల జనగళంగా హృదయాలలో నిలిచిపోయారని సామాజిక సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు నేలనూతల శ్రీధర్ అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం పెద్దూరు శ్రీ గోపాలకృష్ణయ్య స్కూల్లో శనివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. నాలుగు దశాబ్దాల పాటు పార్లమెంటేరియన్‌గా కొనసాగి కార్మికుల కోసం కనీస వేతన చట్టం, రైల్వేలో అనేక సంస్కరణలు తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్, ప్రావిడెంట్ ఫండ్ వంటి సామాజిక భద్రత చట్టాలకు రూపకల్పన చేసి ఎందరో హృదయాలలో స్థానంసంపాదించా రన్నారు.దేశ రక్షణమంత్రిగా ఆయన దీక్షాదక్షతలు నేటి యువతరానికి ఆదర్శనీయమని పేర్కొన్నారు. వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవం, ప్రజా పంపిణీ వ్యవస్థ వంటి విప్లవాత్మక సంస్కరణలకు నాంది పలికి బడుగు జనం ప్రమాణాలను పెంచారన్నారు. లక్షలాది దళిత, అణగారిన విద్యార్థులకు రైల్వే ఉద్యోగ అవకాశాలు కల్పించి వారికి దారి దీపమయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక అధ్యక్షులు తిప్పావజ్జుల నరసింహమూర్తి, కార్యదర్శులు గండికోట సుధీర్ కుమార్, రాయపూడి శరత్ బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చొరవతోనే..

# షుగర్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యకు పరిష్కారం



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** 13 ఏళ్లుగా తాము చేస్తున్న పోరాటం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కృషితో ఫలించిందని కోవూరు షుగర్ ఫ్యాక్టరీ కార్మికులు పేర్కొన్నారు. నెల్లూరు నగరం మాగుంట లే అవుట్ లోని ఆమె నివాసంలో షుగర్ ఫ్యాక్టరీ కార్మిక సంఘ నాయకులు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి పుష్ప గుచ్ఛం యిచ్చి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘ నాయకులు మీడియాతో మాట్లాడుతూ కార్మికులకు చెల్లించాల్సిన 28 కోట్ల బకాయిలను చెల్లించేలా ప్రభుత్వాన్ని ప్రభావితం చేయడంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గార్లు కీలక పాత్ర పోషించారన్నారు. తమ పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కార్మికుల కుటుంబాల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. 13 ఏళ్లుగా దుర్భరమైన తమ జీవితాల్లో కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రశాంతమ్మ వెలుగులు నింపారన్నారు. తమ గొంతుకై నిలిచి 13 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న బకాయిల చెల్లింపునకు మార్గం సుగమం చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి కార్మిక కుటుంబాలు రుణపడి ఉంటాయన్నారు. ఇప్పటి దాకా తాము మాటలు చెప్పి మభ్య పెట్టే నాయకులను చూశామని చెప్పిన మాటకు కట్టుబడ్డ నాయకురాలిని తొలిసారిగా చూస్తున్నామన్నారు. గత సంవత్సరం ఏప్రిల్ నెలలో బుచ్చిరెడ్డిపాలెంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి ప్రచారంలో పాల్గొన్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతమ్మ.. ఇదే విషయంపై తమ వైఖరిని స్పష్టం చేశారు. ఇచ్చిన హామీ మేరకు ఎన్నికలయ్యాక కోవూరు షుగర్ ఫ్యాక్టరీ బకాయిలపై ప్రశాంతమ్మ దృష్టి సారించారు.

### కోవూరును ఇండస్ట్రియల్ హబ్‌గా అభివృద్ధి చేస్తాం

అనంతరం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కార్మికుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ సాకారం అవుతుండటంపై ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఇది ప్రజా ప్రభుత్వమని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం రియల్టర్లకు కట్టబెట్టాలని చూసిన షుగర్ ఫ్యాక్టరీకి చెందిన 124 ఎకరాల భూమిని ఏపీఐఐసీకి అప్పగించి ఇండస్ట్రియల్ హబ్‌గా మారుస్తామన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో షుగర్ ఫ్యాక్టరీ రైతులకు ఆమోదయోగ్యమైన పరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు షుగర్ ఫ్యాక్టరీ కార్మిక సంఘ నేతలు నారాయణ, ఎంవి రమణ, శివ,మస్తాన్ పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, టీడీపీ నాయకులు తిరువూరు అశోక్ రెడ్డి, బెజవాడ వంశీ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడే శ్రీరామ నవమి



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** హిందూ మతాన్ని విశ్వసించే వారందరూ శ్రీరామ నవమి పండుగ రోజున శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. అదే విధంగా శ్రీరాముని ఆలయాలు, ఆంజనేయుని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. పురాణాల ప్రకారం, విష్ణువు ఏడో అవతారమే శ్రీరాముడు. తనకు చిన్నప్పటి నుంచి దురాశ, దుర్గుణాలు వంటివి లేవు. అందుకే శ్రీరాముడిని ఉత్తమ పురుషుడిగా పరిగణిస్తారు. తన బాటలోనే నడవాలని ఇప్పటికీ పెద్దలు చెబుతారు. తన రాజ్యంలో ఎవ్వరికీ ఏ కష్టం రాకుండా ఆదర్శవంతమైన పాలన సాగించారని చరిత్ర చెబుతుంది. అంతేకాదు అతి శక్తివంతమైన శత్రువులను సంహరించి,బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచాడు. అందుకే శ్రీరామ నవమి వంటి రోజున రామయ్య ఆశీస్సుల కోసం తమ జీవితంలో విజయం కోసం ప్రార్థిస్తారు. రామాయణంలో శ్రీరాముడికి వశిష్ట మహర్షి నామకరణం చేశారు. ఇందులో 'రమంతే యోగినో యత్ర రామ' అని ఒక అర్థం ఉంది, అంటే.. యోగీశ్వరులు ఏ దేవుడి నుంచి ఆస్వాదన చెందుతారో వారే రాముడు అని అర్థం. హిందూ మత విశ్వాసాల ప్రకారం దశరథుడు, కౌసల్య దంపతులకు శ్రీరాముడు జన్మించాడు. త్రేతాయుగంలో చైత్ర శుద్ధ నవమి రోజున, వసంత ఋతువు కాలంలో, పునర్వసు నక్షత్రం కర్కాటక లగ్నంలో మధ్యాహ్నం 12 గంటలకు పుట్టాడు. అందుకే ఈ పవిత్రమైన రోజున ప్రతి సంవత్సరం మన దేశంలో శ్రీరామ నవమి వేడుకలను జరుపుకుంటారు.శ్రీరామ నవమి రోజున రామ నామస్మరణ చేయడం వల్ల అనేక రెట్లు పుణ్య ఫలం లభిస్తుందని చాలా మంది నమ్ముతారు. శ్రీ రామ నవమి రోజే సీతారాముల కళ్యాణం జరిగిందని, పట్టాభిషేకం కూడా ఇదే రోజు జరిగిందని చెబుతారు. అందుకని తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా సీతారాముల కళ్యాణం నిర్వహిస్తారు. శ్రీరామ నవమి నాడు ప్రత్యేక పూజలు చేయడం, కళ్యాణం నిర్వహించడం, రామ మంత్రాలు జపించడం వల్ల వెయ్యి రెట్ల ఫలితం కలుగుతుందని విశ్వసిస్తారు. అంతేకాకుండా రామ నామాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జపించడం వల్ల అనేక సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుందని పండితులు చెబుతారు.

## బాబు జగ్జీవన్ రావ్ జయంతి



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం చెంచులక్ష్మి పురం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బోగోలు మండలం ఎమ్మార్పీఎస్ పక్షాన ఎంఈఎస్, ఎంటిఎస్ యానాది సంక్షేమ సంగం పక్షాన భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో బుడ్డయ్య, రాధయ్య, ఇజ్రాయేలు, బోగిరి యోహాను, బోగిరి ప్రభాకర్, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగజ్జీవన్ రామ్ జయంతి



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బాబు జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం మండల పరిషత్ కార్యాలయం నందు జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీహరి, ఏఈ గోపి చంద్రారెడ్డి, ఏవో మంజులమ్మ, జూనియర్ అసిస్టెంట్ రామారావు, టైపిస్ట్ హుమయూన్ పాల్గొన్నారు.

## బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

- నివాళులు అర్పించిన ఎస్పీ కృష్ణకాంత్



**నెల్లూరు క్రైమ్, మేజర్‌న్యూస్ :** మానవతావాదం, ఆదర్శవాదం వంటి పలు సద్గుణాలు కలిగిన మహోన్నత వ్యక్తి బాబు జగజ్జీవన్ రామ్ అని జిల్లా ఎస్పీ జి.కృష్ణ కాంత్ పేర్కొన్నారు. పోలీస్ కార్యాలయంలో భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అంటరానితనంపై ఉక్కుపాదం మోపి, దేశ ప్రజలను సంఘటితం చేసిన గొప్ప దార్శనికులు. ఎంతో మందికి మార్గదర్శకుడైన అజాత శత్రువు అని కొనియాడారు. మొదటి మహిళా లోక్ సభ స్పీకర్ మీరా కుమార్ తండ్రి ప్రజానాయకుడు అయిన బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. ప్రజలకు ఆశాజ్యోతి. రాజనీతిజ్ఞుడు, పరిపాలనాదక్షుడు. ప్రజలు ఆప్యాయంగా 'బాబూజీ' అని పిలిచేవారన్నారు. నేడు వారి 'జయంతి' సందర్భంగా ఆ మహావీరుడికి నమస్సుమాంజలు అర్పించుకుందామన్నారు. డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడిగా, సంఘసంస్కర్తగా, పట్టుదల, వారు చేసిన త్యాగాలకు గుర్తుగా జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ల లో స్మరించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు, డీపీఓ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి సరుకులు పంపిణీ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదరికం నిర్మూలనే ధ్యేయంగా పి4 ప్రణాళికను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టగా, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆదేశానుసారం 6వ డివిజన్లోని ఓ నిరుపేద కుటుంబానికి చెందిన దగ్గుపాటి నాగేంద్రమ్మకు రెండు మాసాల సరిపడా నిత్యవసర సరుకులు ఆ డివిజన్ ఉపాధ్యక్షులు మందాటి రామకృష్ణ (ఆర్కే నాయుడు) శనివారం ఇచ్చి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆదేశానుసారం ప్రభుత్వం ప్రజలు ప్రైవేట్ భాగస్వామ్యం (పి4)లో భాగంగా తాను ముందుకు వచ్చి ఈ నిరుపేద కుటుంబానికి సహాయం చేయడం ఎంతో సంతోషంగా ఉందని, 'మానవ సేవే మాధవసేవా'అని ఇటువంటి కార్యక్రమాలను మునుముందు ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని తమకు తోచిన సాయం చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ తెలుగుదేశం పార్టీ బూత్ కన్వీనర్ రాజ్యలక్ష్మి, కోఆర్డినేటర్ కవిత, బూత్ కన్వీనర్ మేడా శశికుమార్, ఎన్ టీం చరణ్ కుమార్, యూనిట్ ఇంచార్జ్ దారపునేని శ్రీహరి, ఇన్ఛుయెన్సర్లు ఉదయ్ కుమార్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## 7న ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాలు ప్రారంభం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల ఆర్థిక సహకార సంస్థ, ఈడబ్ల్యూఎస్ వారి సహకారంతో ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలో ఈనెల 7వ తేదీ సోమవారం సాయంత్రం పలు మండల కేంద్రాల్లో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాలను (టైలరింగ్) మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రారంభిస్తారు. సోమవారం సాయంత్రం 4 గంటలకు మర్రిపాడు మండల కేంద్రంలోని ఆర్‌బికె భవనం నందు మర్రిపాడు మండల పరిధిలోని మహిళల కోసం కేంద్రాన్ని ప్రంభిస్తారని, సాయంత్రం 5గంటలకు ఆత్మకూరు మునిసిపల్ కార్యాలయ ప్రాంగణంలో, సాయంత్రం 5.30 గంటలకు ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో, సాయంత్రం 6.30 గంటలకు సంగం మండల ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో మహిళల కోసం ఉచిత శిక్షణా కేంద్రాలను రామ నారాయణ రెడ్డి ప్రారంభిస్తారని ఆయన కార్యాలయం ప్రతినిధులు తెలిపారు.

# స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త బాబూజీ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** భారత స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉపప్రధానమంత్రి బాబూ జగజ్జీవన్‌రామ్ అని ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్ సి.గంగాప్రసాద్, మున్సిపాలకులు, నాయకులు పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ గంగాప్రసాద్ ఆధ్వర్యంలో జగజీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్‌చైర్మెన్ సర్దార్, పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని బాబూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు ప్రసంగిస్తూ దేశరాజకీయాల్లో జగజ్జీవన్‌రామ్ చెరగని ముద్ర వేశారని, ఐదుదశాబ్దాలపాటు చట్టసభల్లో ప్రతినిధిగా ఉన్నారని, అనేక కేంద్రకీలకమంత్రిత్వ శాఖాలు నిర్వహించి రికార్డు సృష్టించారన్నారు. ఆయన అంటరానితనం నిర్మూలనకు, దళిత వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని వారు పేర్కొన్నారు. భారత ఉపప్రధానమంత్రిగా కూడా పదవిని నిర్వహించారని, దేశానికి విశేసేవలందించారని, హరితవిప్లవంకు ఆయన శ్రీకారం చుట్టారని, దళితులకు ఓటుహక్కు కోసం, వారి అభివృద్ధి, సంక్షేమం కోసం, దేశస్వాతంత్ర్యం కోసం అనేక పోరాటాలు చేశారని, ఆయన అందరి మదిలో చిరస్మరణీయుడని, ఆయనను స్మరించుకోవడం అత్యంతావశ్యకమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్, కౌన్సిలర్లు సూరా భాస్కరరెడ్డి, కొప్పోలు రమాదేవి, పొడమేకల పెంచలయ్యయాదవ్, మహబూబ్‌బాషా, గంధళ్ళ వేణు, మాదాల శ్రీనివాసులునాయుడు, షేక్ గౌస్ బాషా, దగ్గుమాటి శివకోటారెడ్డి, టిడిపి నాయకులు కొప్పోలు చిన్నపురెడ్డి, వైసిపి వినయ్‌కుమార్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరిమదిలో చిరస్మరణీయుడు బాబూజీ : ఎంపీడీఓ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** భారతదేశానికి విశేషసేవలందించిన భారతస్వాతంత్ర్యత సమరయోధుడు బాబూ జగజ్జీవన్‌రామ్ అందరి మదిలో చిరస్మరణీయుడని ఆత్మకూరు మండలపరిషత్ అభివృద్ధి అధికారి పి.ఐజాక్‌ప్రవీణ్ పేర్కొన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో బాబూజి జయంతి వేడుకలను ఎంపిడివో ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బాబూజి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఐజాక్‌ప్రవీణ్ మాట్లాడుతూ.. బీహార్‌లోని సాధారణ కుటుంబంలో జన్మించిన జగజ్జీవన్‌రామ్ బాల్యంలో అనేక అవమానాలు, ఆటుపోట్లు ఎదుర్కొని ఎట్టకేలకు ఉన్నత విద్య పొందారని, భాసరతస్వాతంత్ర్యసమరంలో పోరాడారని, ఐదు దశాబ్దాలుగా ఆయన చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించారని, అనేక కీలక కేంద్ర మంత్రిత్వశాఖలు నిర్వహించారని, అనేక సంస్కరణలు చేపట్టారని, దళితుల ఓటుహక్కుకోసం, అంటరానితనం నిర్మూలనకు, దళితుల అభ్యున్నతికి అనేక పోరాటాలు చేశారని, హరితవిప్లవంలాంటి అనేక సంస్కరణలు అమలులోకి తెచ్చారని ఐజాక్‌ప్రవీణ్ పేర్కొన్నారు. ఆయన భారతరాజరీయాల్లో చెరగని ముద్రవేశారని, రికార్డు సృష్టించారని ఆయన పేర్కొన్నారు. ఆయనను స్మరించుకోవడం అత్యంతావశ్యకమని ఎండివో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విస్తరణాధికారి డేవిడ్, పాలనాధికారి కె.శ్రీనివాసరావు, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# మండల సర్వసభ్య సమావేశం ప్రశాంతం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** మండల సర్వసభ్య సమావేశం శనివారం ఎంపీపీ ఇనగనూరి మోహన్‌రెడ్డి అధ్యక్షతన ప్రశాంతంగా జరిగింది. ముందుగా ఎంపీపీ ఇనగనూరి మోహన్ రెడ్డి జిల్లా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి చిత్రపటాన్ని మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేయాలని తీర్మానం చేశారు. అనంతరం ఎంపీటీసీ సభ్యురాలు వనిపెంట హైమావతి మాట్లాడుతూ.. ఎంపీపీ ఇనగనూరి మోహన్‌రెడ్డి వింజమూరు మండల మెజారిటీ ఎంపీటీసీ సభ్యుల విశ్వసనీయతను కోల్పోయారన్నారు. మండల పరిషత్ ఎన్నికల సందర్భంగా జరిగిన ఒప్పందం ప్రకారం రెండు సంవత్సరాల కాలం మాత్రమే ఎంపీపీగా కొనసాగాల్సిన ఇనగనూరి మోహన్‌రెడ్డి కాలయాపన చేస్తున్నారని దీనిని మెజార్టీ సభ్యులు దిక్కరిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఒప్పందం పత్రాన్ని ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డికి అందజేశారు. అందుచేత సర్వసభ్య సమావేశంలో అజెండాలో పేర్కొన్న తీర్మానాలు మాత్రమే ఆమోదిస్తామన్నారు. మరి ఎటువంటి తీర్మానాలను మెజారిటీ ఎంపీటీసీలు ఆమోదించడం లేదని తెలిపారు ఏమైనా పనులు ఆమోదించాలంటే సభలో ప్రవేశపెట్టి ఎంపీటీసీ సభ్యుల అనుమతి తీసుకోవాల్సిందని ఆమె తెలిపారు. అనంతరం మండల అధికారులు శాఖల పరంగా ప్రభుత్వం ద్వారా ప్రవేశపెడుతున్న పథకాల వివరాలను సభ ముందుకు తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య ఎంపీటీసీ సభ్యులు పల్లాల కొండారెడ్డి వనిపెంట హైమావతి యాకసిరి భవాని దేగ వంశీ గవ్వల మల్లికార్జున పల్లా పురుషోత్తం ఉంటా లక్ష్మమ్మ సాదం మౌనిక కాటం ప్రసన్న కో ఆప్షన్ సభ్యులు ఎస్కే రఫీ సర్పంచులు మండల అధికారులు కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధులు బాబు జగ్జీవన్ రామ్ : ఎమ్మెల్సీ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు వైఎస్ఆర్సిపి సిటీ ఆఫీసులో స్వాతంత్ర్య సమరయోధులు బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని నగర నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నేతలతో కలిసి వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి శనివారం బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ జాతికి చేసిన సేవలను చంద్రశేఖర్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉప ప్రధానిగా, దేశ రక్షణ శాఖ మంత్రిగా బాబు జగ్జీవన్ రామ్ జాతికి ఎన్నో సేవలు అందించారని తెలిపారు. అణగారిని వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ప్రభుత్వం సమతా దివాస్‌గా నిర్వహిస్తుందని తెలిపారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు : ఎమ్మెల్సీ పర్వతరెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఉగాది పండుగ వారోత్సవాల్లో భాగంగా నెల్లూరు 44వ డివిజన్ చాకలి వీధిలోని లిమహాలక్ష్మమ్మ ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నప్రసాద పంపిణీ కార్యక్రమానికి శనివారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా 44వ డివిజన్ కార్పొరేటర్ నీలి రాఘవరావుతో కలిసి చంద్రశేఖర్ రెడ్డి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద పంపిణీ కార్యక్రమంలో పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని.. భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వేలూరు ఉమా మహేష్, వైసిపి నాయకులు బాలకృష్ణారెడ్డి, మీరా, షఫీ స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోకుల కృష్ణ రైస్‌మిల్ పై దాడులు

**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండలంలోని ఎల్లారగ్రహారం రోడ్‌లో ఉన్న గోకుల కృష్ణ రైస్ మిల్‌పై శనివారం అధికారులు దార్లు నిర్వహించారు. ఈ దాడుల్లో రైస్ మిల్లులో 184గా కింటాల రేషన్ బియ్యం వాటిని గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. కావలి సివిల్ సప్లై ఏఎస్ఓ రవి జల్దింకి డిటి జూలీ బాయ్, వీఆర్వోలు గిరిధర్ రెడ్డి, మాలకొండ ఇల్లు ఈ దాడుల్లో పాల్గొని తనిఖీలు చేపట్టారు. ఈ దాడుల్లో 121 క్వింటాల్లో రేషన్ బియ్యం 9 కింటాల్లో థిస్ కలర్ బియ్యం 53 క్వింటాల నూకలను సీజ్ చేశారు. మిల్లు యజమాని నిమ్మకాయల వెంకటేశ్వర్లపై 6ఏ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. బియ్యాన్ని భద్రత కోసం కావలి ప్రభుత్వ కోడలికి తరలించినట్లు అధికారులు తెలిపారు.

## బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** దివంగత మాజీ ఉప ప్రధాని బాబూ జగజీవన్ రామ్ 118 వ జయంతి కార్యక్రమాలు ఆత్మకూరు పట్టణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ మాదిగల రాజకీయ పోరాట సమితి (ఏపీ ఎమ్మార్పీఎస్) రాష్ట్ర అధ్యక్షులు ఏసుపోగు బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు జగజీవన్ రామ్ జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్రాంత దంత వైద్యులు డాక్టర్ అవినాష్, ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ గడ్డం ఆదినారాయణ హాజరయ్యారు. ఆత్మకూరు పట్టణ మున్సిపల్ బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ జయంతి వేడుకలు నిర్వహించారు. మొదట బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి భారీ పూలమాలను వేసి పుష్పాంజలితో నివాళులర్పించారు. అనంతరం బాబు జగజీవన్ రామ్ వర్ధిల్లాలి, ఆయన ఆశయాలను సాధిస్తామంటూ నినాదాలు చేసి అక్కడే భారీ కేకులు కట్ చేశారు.కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ జగజీవన్ రామ్ జయంతి వేడుకలను కోలాహలంగా నిర్వహించారు. అనంతరం కేకులు కార్యకర్తలకు స్థానిక ప్రజలకు పంపిణీ చేశారు. ఏసుపోగు బాబు, డాక్టర్ అవినాష్ మాట్లాడుతూ బాబు జగజీవన్ రామ్ ఎంతో ఉన్నతమైన ఆశయాలతో తమ జీవితాన్ని మలుచుకున్నారని, ఆయన ఆశయ సాధన కోసం తాము నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏపీ ఎంఆర్పిఎస్ ఆత్మకూరు నియోజకవర్గ ఇన్చార్జ్ భూలోకం రత్నం మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు ఏసుబాబు శ్రీనివాసులు, కనుమూరు నాగరాజు, ఎం.రత్నం, వీవీఎస్ చక్రవర్తి, మొద్దు పెంచలరత్నం తదితరులు హాజరయ్యారు.

# నేటి సమాజంలో విలువలతో కూడిన విద్య అవసరం

- జిల్లా సైన్స్ అధికారి కరుణాకర్ రెడ్డి
- నాగార్జున స్కూల్‌లో వైభవంగా వార్షికోత్సవ వేడుకలు
- ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు..




**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో శుక్రవారం రాత్రి 38వ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలైనవారికి, అలాగే చదువులో మంచి ర్యాంకులు సాధించిన వారికి ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. అంతకముందు నాగార్జున లిటిల్ జెమ్స్ చిన్నారులకు కాన్వోకేషన్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్ వ్యవస్థాపకులు ఎన్ బాలసుబ్రమణ్యం, గాయత్రీ దేవి, రాష్ట్ర ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ అధ్యక్షులు కర్తం ప్రతాపరెడ్డిలు, జిల్లా సైన్స్ అధికారి కరుణాకర్ రెడ్డి, రిటైర్డ్ డీఎస్పీ తోట ప్రభాకర్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఏవీ.సుధాకర్, ట్రీస్ సంస్థ అధ్యక్షులు షేక్ నౌరోజ్‌లు విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ.. పిల్లల భవిష్యత్ నిర్మాణంలో తల్లిదండ్రులు, స్కూల్ ప్రముఖపాత్ర వహిస్తాయన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు జీవనాన్ని ఇస్తే, పుట్టిన తరువాత తల్లిదండ్రులకు పిల్లలే జీవితంగా మారతారన్నారు. అటువంటి పిల్లల భవిష్యత్తు గురించి అహర్నిశలు ఆలోచించే తల్లిదండ్రులు ముఖ్యంగా వారికి ఆస్తులను అందివ్వడం కాదు.. వారి జీవిత భవిష్యత్తుకు అమోఘమైన మార్గాన్ని చూపిస్తూ ఉన్నత విద్యను అందించాలన్నారు. నేటి కాలంలో పిల్లల బాహ్యప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనించుకోవాలని, దాని ద్వారా సమగ్ర మానసిక పరిపక్వత, విలువలతో కూడిన జీవన విధానం నేర్చుకుంటారని ఆయన వివరించారు. సమావేశం అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, కరాటే విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

# ఎన్టీఆర్ సృజల పథకం పనులను వేగవంతం చేయండి






## కమిషనర్ సూర్యతేజ

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మరియు పురపాలక శాఖ మంత్రివర్యులు డాక్టర్. పి. నారాయణ ఆదేశాల మేరకు నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో సురక్షిత తాగునీటి సరఫరా ఎన్టీఆర్ సృజల పథకం పనులను వేగవంతం చేసి అన్ని ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులోకి తేవాలని కమిషనర్ సూర్య తేజ అధికారులను ఆదేశించారు.స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం, జనార్దన్ రెడ్డి కాలనీ ప్రాంతాల్లోని ఎన్టీఆర్ సృజల తాగునీటి సరఫరా కేంద్రాలను శనివారం తనిఖీ చేసి తాగునీటి నాణ్యతను పరీక్షించారు.అనంతరం ఆత్మకూరు బస్టాండు, మినీ బైపాస్ తదితర ప్రాంతాలలో విద్యుత్ వీధిదీపాల వ్యవస్థను కమిషనర్ పరిశీలించారు. స్థానిక పొదలకూరు రోడ్డు ప్రధాన మార్గంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ కార్యక్రమాలను పర్యవేక్షించారు. రోడ్డు విస్తరణ కార్యక్రమంలో నిర్దేశించిన పరిధి మేరకు విస్తరణను చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో నగరపాలక ఎస్ఈ రామ్మోహన్‌రావు, ఇంజనీర్లు, పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు వేణు, వార్డు సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# శబరి శ్రీరామ క్షేత్రంలో శ్రీరామ నవమి వేడుకలు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు దుర్గామిట్టలో వెలిసిన శ్రీ శబరి శ్రీరామ క్షేత్రంలో శ్రీరామ నవమి వేడుకలకు సర్వం సిద్ధం చేశారు. శనివారం ఉదయం రాముల వారికి విశేష ద్రవ్యాలతో లేపనం చేసి నలుగు పెట్టి విశేష మంగళ స్నానాలు చేయించారు. శ్రీ సీతారాములను పెళ్ళికుమార్తె, పెళ్ళి కుమారునిగా తయారు చేశారు. ముత్తైదువుల చేత స్వామి అమ్మవార్ల కళ్యాణానికి తలంబ్రాలు కల్పించారు. నవమి వేడుకలకు హెూమం చేసి పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. స్వామి వారికి పంచామృతాభిషేకాలు ఘనంగా నిర్వించారు. 8 రోజులుగా జరుగుతున్న హెూమాలు శనివారంతో సమాప్తం అయ్యాయి. ఆదివారం ఉదయం 9 గంటలకు శ్రీ స్వామి వారిని వేడుకగా తీసుకుని వెళ్ళి రామ కోటి శ్రీరామ స్తూపం వద్ద కళ్యాణ మహెూత్సవం జరుగునని ఆలయ అర్చకులు తెలిపారు.



# ఎక్సైజ్ కార్యాలయంలో ఘనంగా

## జగజ్జీవన్‌రాం జయంతి



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ కార్యాలయంలో భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్‌రాం 118వ జయంతి సందర్భంగా పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. భారత దేశానికి చేసిన సేవల గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

### తాగుబోతుల వీరంగం..

# యువకుడిపై బీరు బాటిల్‌తో దాడి



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలో బ్రాందీషాపుల వద్ద మద్యం మత్తులో తాగుబోతుల వీరంగం సృష్టించింది. బార్లను తలపించేలా మారిన బ్రాందీషాపుల వద్ద మద్యం సేవిస్తున్న కొందరు వ్యక్తుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ సంఘటనలో ఒక యువకుడిపై బీరు బాటిల్‌తో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. గాయపడిన యువకుడిని స్థానికులు వెంటనే పొదలకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో.. సంఘటన స్థలానికి వెంటనే చేరుకున్న ఎస్ఐ హనీఫ్, సిబ్బంది దాడికి పాల్పడ్డ వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.

# రంగడి దేవస్థానంలో నవమి వేడుకలు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరం రంగనాయకుల పేటలో వెలిసిన శ్రీ తల్పగిరి రంగనాథస్వామి వారి దేవస్థానంలో ఆదివారం శ్రీరామ నవమి సందర్భంగా ఉదయం 8.30 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ రంగనాథస్వామి వారికి, సీతా లక్ష్మణ హనుమత్సమేత శ్రీరామ చంద్రస్వామి వారికి తిరుమంజనం, ఉదయం 10.30 గంటలకు శ్రీరామ అవతార ఘట్ట పురాణ పఠనం, 11 గంటలకు శ్రీసీతారాముల కళ్యాణం, సాయంత్రం 6.30 గంటలకు శ్రీ రంగనాథస్వామి వారికి హనుమంత సేవ పేట ఉత్సవం జరుగుతుందని, కావున భక్తులందరూ విచ్చేసి శ్రీస్వామివారిని దర్శించుకొని శ్రీస్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కార్య నిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాసరెడ్డి, చైర్మన్ మంచి కంటి శ్రీనివాసులు, ధర్మకర్తల మండలి వారు తెలిపారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు ఏప్రిల్ 5 డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలను వెంకటగిరి నియోజకవర్గం సైదాపురం మండల కేంద్రంలో జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్' ఆదిశేషు మాట్లాడుతూ.. 1946లో, అతను జవహర్‌లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టాడు. భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ కార్మిక మంత్రి, భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడు. అతను సామాజిక న్యాయం రాజ్యాంగంలో పొందుపరచబడిందని నిర్ధారించాడు. అతను భారత జాతీయ కాంగ్రెస్ సభ్యుడిగా నలభై సంవత్సరాలకు పైగా వివిధ శాఖల క్యాబినెట్ మంత్రిగా పనిచేశాడు. మరీ ముఖ్యంగా అతను 1971 ఇండో-పాక్ యుద్ధం జరిగిన సమయంలో భారత రక్షణ మంత్రిగా ఉన్నాడు, ఫలితంగా బంగ్లాదేశ్ ఏర్పాటుకు సుగమం ఏర్పడింది. భారతదేశంలో హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో అతను అందించిన సహకారం, కేంద్ర వ్యవసాయ మంత్రిగా తన రెండు పదవీకాలాల్లో 1974 కరువు సమయంలో, ఆహార సంక్షోభాన్ని నివారించటానికి ప్రత్యేకంగా అదనపు మంత్రిత్వ శాఖను నిర్వహించమని కోరినప్పుడు అంగీకారం తెలుపటం ఎప్పటికీ గుర్తుంచుకోవాల్సిన విషయం. భారత అత్యవసర స్థితి సమయంలో (1975-77) ప్రధాని ఇందిరాగాంధీకి మద్దతు ఇచ్చినప్పటికీ, 1977లో కాంగ్రెస్‌ని విడిచిపెట్టి, జనతా పార్టీ కూటమిలో చేరాడు. తరువాత కాంగ్రెస్ ఫర్ డెమోక్రసీ పార్టీతోపాటు అతను భారత ఉప ప్రధానమంత్రిగా పనిచేశాడు (1977-79). తరువాత 1981లో, అతను భారత జాతీయ కాంగ్రెస్ (జె)ను స్థాపించాడు. అతని మరణం తరువాత, అతను స్వతంత్ర భారతదేశం మొట్టమొదటి క్యాబినెట్‌లో చివరిగా జీవించి ఉన్న చివరి తాత్కాలిక మంత్రి, జీవించి ఉన్న చివరి సభ్యుడు అని ఎంఈఎఫ్ మండల అధ్యక్షుడు మంగళపురి చిరంజీవి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు సుబ్రమణ్యం నాయుడు, మండల జడ్పీటిసి, చిత్తలూరు పోలయ్య, ఎంఈఎఫ్ రాష్ట్ర అడిషనల్ సెక్రటరీ డాక్టర్ ఆదిశేషు, ఆర్ఎంపీ డాక్టర్ చంద్రబోస్, ఎంఈఎఫ్ మండల అధ్యక్షుడు మంగళ పూరి చిరంజీవి, ఎంఈఎఫ్ వెంకటగిరి ఇంచార్జ్ భాస్కర్, అంబేద్కర్ దళిత సేవా సంఘం అధ్యక్షులు మల్లారపు పెంచలయ్య, హెడ్ కానిస్టేబుల్ సుదర్శన్, వెంకటరత్నం, సిహెచ్ అంకయ్య, మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు నరసింహ, గంగాధర్, అద్దంకి పెంచలయ్య, ఆత్మకూర్ పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్‌ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి



## జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ

**నెల్లూరు టౌన్, మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం నందు డిప్యూటీ సీఈవో మోహన్ రావు తో కలిసి దళితుల అభ్యుదయానికి నిరంతరం కృషి చేసిన సంఘసంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ అరుణమ్మ మాట్లాడుతూ.. బాబుజీగా ప్రఖ్యాతి గాంచిన జగ్జీవన్ రామ్ అంటరానివారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఒక సామాన్య రైతు కుటుంబంలో 1908 ఏప్రిల్ 5న బాబూ జగ్జీవన్ రామ్ జన్మించారన్నారు. పేద అట్టడుగు వర్గాల కోసం ఆయన నిరంతరం పోరాటం చేసి ఉప ప్రధాని స్థాయికి చేరుకున్నారన్నారు. భారత రాజకీయ, సామాజిక రంగాలల్లో వెలుగొందిన జగ్జీవన్ రామ్ తన 78వ ఏట కన్నుమూశారు అన్నా రు. బాబూజీ అని పిలిపించుకున్న ఆయన నడిచిన బాట అనుసరించిన ఆదర్శాలు, చూపిన సంస్కరణ మార్గాలను గుర్తు చేసుకుంటూ ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన ఎంతైనా అవసరం ఉందని తెలిపారు. 1946లో జవహర్ లాల్ నెహ్రూ ఏర్పాటుచేసిన తాత్కాలిక ప్రభుత్వ క్యాబినెట్లో అతి చిన్న వయసు లో మంత్రి అయ్యారు అన్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశానికి తొలి కార్మిక శాఖ మంత్రిగా జగ్జీవన్ రామ్ ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీరామనవమి శుభాకాంక్షలు

## ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి



**నెల్లూరు, మేజర్ న్యూస్ :** శ్రీరామ మార్గం ధర్మమార్గమని, ఆయన మార్గంలో నడిచినవారికి శ్రీరాముడి ఆశీసులు ఎల్లవేళలా ఉంటాయని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం శ్రీ రామ నవమి సందర్భంగా జిల్లా ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. రాముడు ధైర్యానికి, నిజాయితీకి, శాంతికి ప్రతీక అని, ఎటువంటి విపత్కర పరిస్థితులలో అయినా సత్యానిష్ఠలతో జీవించాలన్న శ్రీరాముల వారి సుగుణాలు నేటి సమాజానికి ఆదర్శం కావాలని ఆయన ఆకాంక్షించారు. శ్రీరాముడి కృప ప్రతి ఇంట ఆనందంతో నింపాలని, అన్ని శుభాలు కలగాలని కోరారు. రాముడి ఆశీస్సులతో అందరి జీవితంలో శాంతి, ఆరోగ్యం, ధనసమృద్ధి వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

## జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో

# వైద్య శిబిరం నేడే

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో జానవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం సహకారంతో ప్రతి రెండు నెలలకు ఒకసారి నిర్వహిస్తారు. షుగర్, బీపీ, గుండె సంబంధిత వ్యాధుల వైద్య శిబిరం ఈనెల 6వ తేదీన నిర్వహిస్తామని వేదిక నాయకులు పేర్కొన్నారు. ఆత్మకూరు పట్టణంలోని శ్రీ షిరిడి సాయిరాం కళాశాలలో ఆదివారం ఉదయం 7 గంటల నుండి11 గంటల వరకు నిర్వహిస్థామన్నారు. ఈ వైద్య శిబిరంకు నెల్లూరు రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాల నుండి ప్రముఖ వైద్యులు ఎం.వి.రమణయ్య, నెల్లూరు మెడికవర్ హాస్పిటల్ నుండి ప్రముఖ గుండెవ్యాధి నిపుణులు డాక్టర్ ఎం.బాలకృష్ణ విచేస్తారన్నారు. కావున సభ్యులందరికీ, ప్రజలకు తెలియజేస్తున్నామన్నారు.. సభ్యులందరూ వారి పరిసర ప్రాంతాల్లో గల బీపీ, షుగర్, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడు వారికి తెలియజేయవలసినదిగా కోరుతున్నామన్నారు. వైద్య శిబిరంకు హాజరగు పేషెంట్లు పాత మందుల చీటీని(పుస్తకం) తీసుకొని రావలసినదిగా కోరుతున్నామన్నారు. షుగర్ టెస్ట్ 1సారి చేయించుకున్న వారికి 25 రూపాయలు ఆహారం తిన్న తర్వాత రెండో సారి కూడా చేయించుకునే వారు మరో 25 రూపాయలు చెల్లించాలని పేర్కొన్నారు. ఇన్సులిన్ ఒకటికి 80 రూపాయలకె అందజేస్తామన్నారు. రెండు నెలలకు (షుగర్, బిపి లకు)అవసరమగు మందులు కేవలం 200 రూపాయలకె ఇస్తామని పేర్కొన్నారు. వేసవి దృష్ట్యా పేషంట్లందరూ ఉదయం 11 గంటల లోపు వచ్చి వైద్య పరీక్షలు చేయించు కోవలసినదిగా వారు కోరారు.

# కోదండ రామస్వామి విగ్రహ ప్రతిష్టకు కంచి అన్నప్రసాద వితరణ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం, రావులకొల్లు గ్రామ ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మింపబడిన శ్రీ సీతాలక్ష్మణ హనుమత్స మేత కోదండరామస్వామి ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్టకు విచ్చేసిన భక్తులకు నిత్యాన్నదాత, శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కంచి పరమేశ్వర రెడ్డి శనివారం భారీగా అన్నప్రసాద వితరణ గావించారు. గత కొన్ని రోజులు ముందు రావులకొల్లు గ్రామవాసులు నిత్యాన్నదాత కంచి పరమేశ్వర రెడ్డిని కలిసి శ్రీ సీతా లక్ష్మణ హనుమత్సమేత కోదండ రామస్వామి నూతన విగ్రహ ప్రతిష్టకు ఆహ్వానించారు. అలాగే విగ్రహ ప్రతిష్ట నాడు వచ్చిన భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరగా ప్రతిష్టకు విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి ట్రస్టు సభ్యులు పాల్గొని విగ్రహ ప్రతిష్టకు విచ్చేసిన భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించడం జరిగింది. దేవస్థాన కమిటీ సభ్యులు మాట్లాడుతూ అన్నదాన వితరణ కార్యక్రమం ఏర్పాటు చేసి తమ గ్రామానికి అండగా నిలిచిన నిత్యాన్నదాత కంచి పరమేశ్వర రెడ్డికి తాము రుణపడి ఉంటామని, వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి వారి సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఇలాంటి దైవ కార్యక్రమాలే కాకుండా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ పేద, బడుగు, బలహీన వర్గాల వారికి అండగా నిలబడుతున్న కంచి పరమేశ్వర రెడ్డికి ఆ కోదండరామస్వామి ఆశీస్సులు వారికి వారి కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని ఆ దేవున్ని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధితో ప్రాణభిక్ష

## సునీతమ్మకు నగదు చెక్కు అందజేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** అంతంత మాత్రం ఆర్థిక పరిస్థితి. హార్ట్ బై పాస్ సర్జరీ చేయించుకోకపోతే ప్రాణానికి ముప్పన్నారు డాక్టర్లు. దిక్కుతోచని పరిస్థితిలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని ఆశ్రయించింది బుచ్చిరెడ్డి పాళెం పట్టణానికి చెందిన జొన్నలగడ్డ సునీతమ్మ. దీంతోమానవతా దృక్పథంతో స్పందించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్ళారు. జొన్నలగడ్డ సునీతమ్మ వైద్య నివేదిక పరిశీలించిన ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు జొన్నలగడ్డ సునీతమ్మకు అత్యవసర వైద్య చికిత్సకై 4 లక్షల 50వేల ఆర్థిక సహాయం మంజూరు చేశారు. నెల్లూరు నగరం మాగుంట లే అవుట్‌లోని విపిఆర్ నివాసాల్లో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి జొన్నలగడ్డ సునీతమ్మకు 4లక్షల 50వేల ముఖ్యమంత్రి సహాయ చెక్కు అందచేశారు.

# శ్రీరామనవమి శుభాకాంక్షలు : ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ధర్మం, న్యాయం, నిస్వార్థత అనే మానవీయ విలువలకు ప్రతీక అయిన శ్రీరాముల వారి జీవితం స్ఫూర్తి దాయకమని కోవూరు ఎమ్మెల్యే వేమి రెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆమె కోవూరు నియోజకవర్గ ప్రజానీకానికి శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియ జేశారు. శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషం, శాంతి, సౌభాగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. మర్యాద పురుషోత్తముడైన రాముల వారి జీవితం, కర్తవ్య దీక్ష, ఉన్నత ఆదర్శాలు సర్వ మానవాళికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ఎటువంటి విపత్కర పరిస్థితులలో అయినా సత్యానిష్ఠలతో జీవించాలన్న శ్రీరాముల వారి సుగుణాలు నేటి సమాజానికి ఆదర్శం కావాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆకాంక్షించారు.